తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

31 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 195

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం



### • జనవరి 3న చర్చలకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,తరంగాలు

రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్‌పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)ని ఆహ్వానించింది. రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీంకోర్టు కమిటీ రైతులతో చర్చలు జరపనుంది. ఎస్‌కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్‌కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు రమిందర్ సింగ్

-మిగతా 2 లో





## మన్మోహన్ కు శాసన సభ ఘన నివాళి

### భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం

- ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సీఎం రేవంత్
- మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు
- ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు

హైదరాబాద్,తరంగాలు

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన

-మిగతా 2 లో



## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

- పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా
- కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్

కరీంనగర్,తరంగాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2

-మిగతా 2 లో



## 2024 డిసెంబర్ విమానయానాలకు చీకటి నెల

- వివిధ ప్రాంతాల్లో ఏడు ఘోర ప్రమాదాలు
- ఏకంగా 240 మంది దుర్మరణం

న్యూఢిల్లీ,

2024 ముగింపునకు చేరింది మరికొన్ని గంటల్లో కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు ప్రపంచం మొత్తం సిద్ధమవుతోంది. అయితే, ఏడాది చివరి నెల డిసెంబర్ విమానయాన

-మిగతా 3 లో

## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత
- డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం
- అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు

హైదరాబాద్,తరంగాలు

ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో

-మిగతా 2 లో



## మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పీవీ



- రాజకీయాలకు అతీతంగా ఆర్థిక బాధ్యతలు అప్పగించిన పీవి
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలన్న తీర్మానానికి ఆమోదం
- పీవికి కూడా ఢిల్లీలో గుర్తింపు దక్కాలని కోరిన కేటీఆర్

హైదరాబాద్,తరంగాలు

మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హాయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు.

-మిగతా 2 లో

## తెలంగాలో పది మంది ఐపీఎస్‌ల బదిలీ

### 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ల బదిలీ




హైదరాబాద్,

తెలంగాణలో 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను

-మిగతా 2 లో



## మహా కుంభమేళాకు భారీ ఏర్పాట్లు

### 160,000 టెంట్లు, 150,000 టాయిటెట్లు, 1250 కిలోమీటర్ల పైపులైన్

మహాకుంభ్‌నగర్,

జనవరి 13వ తేదీ నుంచి ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా జరగనున్నది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. గంగా, యమునా, సరస్వతీ నదీ సంగమ ప్రదేశంలో

-మిగతా 2 లో

# మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి

(మొదటి తరువాయి)

సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్‌ఆర్‌ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్టిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ౹౹÷నాన్షియల్ డిస్టిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చు కున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు.

దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

# మన్మోహన్ గొప్పతనాన్ని గుర్తించిన పీవీ

(మొదటి తరువాయి)

కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శీలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. దీంతో మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి తాను వచ్చింది పదవుల కోసమో, పోర్టుఫోలియోల కోసమో కాదు.. తెలంగాణ కోసమని చెప్పిన కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ నిబద్ధతతో వచ్చారో అది ఫలించాలని కోరుకుంటున్నానని కేసీఆర్‌తో మన్మోహన్ అన్నారు. మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుందని, కర్మయోగిగా గుర్తించబడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత.. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు. అలాగే మన్మోహన్ సింగ్ నమ్మారు కాబట్టే.. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దానిని తాము మర్చిపోం అని అన్నారు. మన్మోహన్ సింగ్ నిబద్ధతను గుర్తుచేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన తర్వాత ఆరు నెలలకు కేసీఆర్.. క్యాబినెట్ సహచరుడిగా డిసెంబర్ ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నానని, తమకు సమయం ఇవ్వాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను తీసుకొస్తున్నానని, తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలకు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న నాటి ప్రధాని 45 నిమిషాలు సమయమిచ్చారు. ఆయన గొప్పతనమేంటంటే.. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని ప్రధాని వద్దకు 2004, డిసెంబర్ 18న ఒక బృందాన్ని తీసుకెళ్తే, 45 నిమిషాలు సమయమిచ్చిన మన్మోహన్ సింగ్ గంటన్నరపాటు వారితో గడిపారు. ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్ సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ కూడా, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంస్కరణల బాట నుంచి వెనక్కి తగ్గలేదు. ఆయన్ని మనం సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా అని పిలువవచ్చు. మన్మోహన్ కాదు ఈయన మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు.

## 2024 డిసెంబర్ విమానయానాలకు చీకటి నెల

(మొదటి తరువాయి)

చరిత్రలో 'చీకటి నెల'గా నిలిచింది. ఎందుకంటే డిసెంబర్ నెలలో ఏకంగా ఏడు ఘోరమైన విమాన ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. మొత్తం ఏడు ప్రధాన ఘటనల్లో ఏకంగా 240 మంది మరణించడం కలచివేస్తోంది. ఈ ఒక్క నెలలో జరిగిన విమాన ప్రమాదాలు విమానయాన భద్రతపై పలు ప్రశ్నల్ని లేవనెతుతున్నాయి. దక్షిణ కొరియాలో ఆదివారం ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. దాదాపు 179 మంది ప్రయాణికులు సజీవంగా దహనమయ్యారు. ల్యాండింగ్ అవుతున్న సమయంలో గేర్ పనిచేయకపోవడంతో విమానం వేగంగా రన్‌వేపై దూసుకువెళ్లి ఫెన్సింగ్ గోడను ఢీకొంది. వెంటనే విమానంలో మంటలు చెలరేగి అందులోని ఇద్దరు సిబ్బంది మినహా మొత్తం 179 మంది సజీవదహనం చెందారు. దక్షిణ కొరియా విమానయాన చరిత్రలోనే ఇది అత్యంత ఘోర ప్రమాదంగా భావిస్తున్నారు. డిసెంబర్ 25న అజర్‌బైజాన్ విమానం కూలిన ప్రమాదంలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. అజర్‌బైజాన్ రాజధాని బాకు నుంచి రష్యాలోని గ్రోజ్నీకి బయల్దేరిన విమానాన్ని పొగమంచు కారణంగా కజకిస్థాన్‌లోని అక్టౌ విమానాశ్రయానికి మరలించారు. విమానం దానికి దగ్గర్లో ల్యాండ్ అవుతున్నప్పుడు పక్షి ఢీకొనడంతో కుప్ప కూలి మంటలు చెలరేగాయి. ఆ సమయంలో విమానంలో 37 మంది అజర్‌బైజాన్ వాసులు, 16 మంది రష్యన్లు, ఆరుగురు కజకిస్థానీలు, ముగ్గురు కిర్గిస్థానీ పౌరులు ఉన్నారు. ఈ ఘటనలో 38 మంది దుర్మరణం పాలయ్యారు. 27 మంది గాయపడ్డారు. డిసెంబర్ 22న మూడు ప్రమాదాలు.. 19 మంది మృతి డిసెంబర్ 22న బ్రెజిల్‌లో సంభవించిన విమాన ప్రమాదంలో పది మంది ప్రాణాలు కోల్పోయారు. విదేశీ ప్రయాణికులతో వెళుతున్న ఓ బుల్లి విమానం ఆదివారం దక్షిణ బ్రెజిల్ టూరిస్ట్ సిటీ గ్రామాడోలోని దుకాణాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో విమానంలో పది మంది ఉండగా.. వారంతా ప్రాణాలు కోల్పోయారు. క్రిస్మస్ పండుగకు కొద్ది రోజుల ముందు ఈ ఘటన జరిగింది. అందరూ పండుగ కోసం ముస్తాబవుతున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడం స్థానికుల్లో విషాదాన్ని నింపింది.

## మహాకుంభమేళాకు భారీ ఏర్పాట్లు

(మొదటి తరువాయి)

జరిగే మహాకుంభ్‌కు లక్షల సంఖ్యలో జనం హాజరుకానున్నారు. పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు భారీ ఏర్పాట్లు చేశారు. రోడ్లు వెడల్పు చేసి, ఘాట్లను సమం చేసి, నది వద్ద టెంట్లు ఏర్పాటు చేసే అంశంలో కార్మికులు ఓ సైన్యంలా పనిచేస్తున్నారు. ప్రధాని మోదీ మన్‌కీ బాత్ ప్రోగ్రామ్‌లో దీనిపై మాట్లాడారు. ఐకమత్యానికి మహాకుంభ్ అని మోదీ ఆ ఈవెంట్‌ను వర్ణించారు. మహాకుంభ్ నుంచి తిరిగి వెళ్తూ.. ద్వేష, విభజన భావాన్ని వీడాలని సందేశం ఇచ్చారు. మహాకుంభ్ కా సందేశ్.. ఏక్ హెూ పూరా దేశ్ అని మోదీ అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభ్.. వచ్చే ఏడాది జనవరి 13వ తేదీన పౌశ పున్నమి రోజున ప్రారంభంకానున్నది. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో మహాకుంభ్ ముగుస్తుంది. ఆ పవిత్ర సమయంలో నదీ స్నానం చేసేందుకు దేశం నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు ప్రయాగ సంగమం వద్దకు చేరుకుంటారు. ఈ ఏడాది మహాకుంభ్ సమయంలో సుమారు 40 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాటు చేస్తున్నారు. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. సుమారు లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్‌ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు. సులభ స్నానాల కోసం తొమ్మిది పేవ్మెంట్ ఘాట్లు, ఏడు రివర్‌ఫ్రెంట్ రోడ్లు, 12 కిలోమీటర్ల తాత్కాలిక ఘాట్లను నిర్మిస్తున్నారు. ఏడు బస్టాండ్లను నిర్మిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సర్వాంగసుందరంగా తీర్చేందుకు స్ట్రీట్ పెయింటింగ్స్ చేస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి ప్రయాగ్‌రాజ్‌లో నదీ పరివాహక ప్రాంతం తగ్గిపోయింది.

## రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం

(మొదటి తరువాయి)

పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది. బంద్‌తో వందేభారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్‌ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్‌పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు.

## రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

(మొదటి తరువాయి)

మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చేడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మిషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమిషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి తరువాయి)

ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించ నున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైళ్లు అర్ధరాత్రి వరకు సేవలందించనున్నాయి. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా రాత్రి 12.30 వరకు నడవనున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అర్ధరాత్రి 12.30కి చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరి 1.15 వరకు డెస్టినేషన్ స్టేషన్లో చేరుకోనున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు ఉండటంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా జరిగే అవకాశం ఉండటంతో సేఫ్ గా ఇంటికి చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ క్రమంలో.. ప్రయాణికులు మెట్రో రైల్‌లో సేవ్ జర్నీ చేయాలని మెట్రో ఎండీ సూచించారు. మెట్రో రైల్ సేవలను ప్రత్యేక అకేషన్ పండుగలు టైంలో అర్ధరాత్రి వరకు మెట్రో సేవలను పొడిగిస్తున్నట్టు తెలిపారు. మద్యం తాగి మెట్రోలో తోటి ప్రయాణికులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయాణికులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మెట్రో ఎండీ సూచించారు.

## తెలంగాలో పది మంది ఐపీఎస్‌ల బదిలీ

(మొదటి తరువాయి)




ప్రభుత్వం బదిలీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక బదిలీ అయ్యారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

-మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి
-వామపక్ష పార్టీలు డిమాండ్.



**సూర్యాపేటజిల్లాబ్యూరో,తరంగాలు**
రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యల బాధాకరమని, తక్షణమే ఆయనను మంత్రివర్గంలో నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి , న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ , సిపిఐ జిల్లా నాయకులు దంతాల రాంబాబు, ఎం సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్నడిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన , తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు. భారతదేశ లౌకిక , ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు. ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలనిడిమాండ్ చేశారు.ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు .తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు. భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు.అమిత్ షా , బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ,ఇది మరోసారి రుజువయిందన్నారు.ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్ ,బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు , ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు. మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు వామపక్ష పార్టీలుఉద్యమాలను కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు , కో లిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్యఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలే బోయిన కిరణ్ ,జిల్లా అధ్యక్షుడు సింహాద్రి ,పి వై ఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ ,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పోరండ్ల దశరథ ,దండి ప్రవీణ్, మందడి శ్రీధర్, ఓంకార్, మల్లారెడ్డి, దూదిపాల ప్రవీణ్ వేణు, సిపిఐ పట్టణ నాయకులు గాలి కృష్ణ, ఎం సిపిఐ యూ జిల్లా నాయకులు ఏపూరి సోమన్న, సిపిఎం నాయకులు వీరబోయిన రవి, ఎం రాంబాబు, చిన్న పంగ నరసయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

-తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పూర్వ రాష్ట్ర అధ్యక్షులు తీకుళ్ళ సాయి రెడ్డి



**సూర్యాపేటజిల్లా బ్యూరో, తరంగాలు**
ఉపాధ్యాయల, పెన్షనర్స్ సరేండర్ లీవ్ బిల్స్, జి.పి.ఎఫ్, మెడికల్ బిల్స్ గత రెండు సంవత్సరాలుగా చెల్లించకపోవడం విచారకరమని, ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి ఈ విషయంలో స్పష్టంగా కనిపిస్తుందని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పూర్వ అధ్యక్షులు తీకుళ్ళ సాయి రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వ చర్యలను తిట్టిపోసి ప్రభుత్వం లోకి వచ్చిన ఈ ప్రభుత్వం నేడు గత ప్రభుత్వం కన్నా అధ్వానంగా వ్యవహరిస్తుందనీ ఆయన ఆరోపించారు. సర్వీసులో ఉన్నప్పుడు ప్రభుత్వానికి సమర్పించిన బిల్లులు రిటైర్ అయ్యాక కూడా ఈ ప్రభుత్వం ఇవ్వలేక పోతుందనీ వివరించారు. రిటైర్డ్ అయ్యాక వచ్చే డబ్బుతో పిల్లల పెళ్లి చేయాలని, ఇల్లు కట్టుకోవాలని, బ్యాంక్ లోన్స్ చెల్లించాలని చేసుకున్న ప్లాన్స్ అన్నీ కూడా ఫెయిల్ అయ్యి పెన్షనర్స్ పరువుపోతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ప్రభుత్వం లోకి రాక ముందు చెప్పిన మాటలన్నీ నీటిమీద రాతలయ్యాయనీ దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం అన్ని డి.ఎ. లు ఇచ్చినప్పటికిని, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు డి ఎ లు పెండింగ్ లో పెట్టడం చాలా అన్యాయం అన్నారు. ఇక పి.ఆర్.సి గూర్చి, ఇతర పెండింగ్ సమస్యలగూర్చి మాట్లాడే పరిస్థితే లేదనీ వాపోయారు. విద్యారంగం పూర్తిగా సమస్యలతో సతమతం అవుతుందనీ, ఇరవై రోజులుగా ఉద్యమాలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను కనీసం చర్చలకు కూడా పిలవకుండా నిర్లక్ష్యం చేయడం సబబుకాదనీ వివరించారు. దీనితో వేలాదిమంది కె.జి.బి.వి. విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందనీ, ముఖ్యమంత్రి వారి పనిలో బిజీగా ఉన్నారనీ ఎద్దేవా చేశారు. పెన్షనర్స్, ఉపాధ్యాయులు పెండింగ్ బిల్లులకోసం కార్యాలయాల చుట్టూ తిరిగే బిజీ లో ఉన్నారనీ, విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల గూర్చి చర్చించడానికి, మానవ వనరుల నిర్మాణం చేసే విద్యాశాఖకు కనీసం ఈ రాష్ట్రం లో విద్యామంత్రి లేకపోవడం కడు శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి పెన్షనర్స్ కు, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, ఎస్.ఎస్.ఎ. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రిని సాయి రెడ్డి డిమాండ్ చేశారు.

# బి.ఆర్.అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు అర్థరహితం



**కేసముద్రం, డిసెంబర్ 30, (తరంగాలు)**
కేంద్ర హూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఐక్య కమ్యూనిస్టు పార్టీలు తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు మార్తినేని పాపారావు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్,ఎం సి పి ఐ నాయకులు మరి పెల్లి మొగిలి మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదవిలో ఉండి చట్టాన్ని,రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్ ను కించపరిచే అగౌరవపరిచే వ్యాకలి చేయడం ఆయన హెూదాకు తగదన్నారు.ఇది దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీయటమేనని, అమిత్ షా వ్యాఖ్యలపై ఇప్పటికీ ప్రధానమంత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించకపోవడం విచారకరం అన్నారు.ఈ వ్యాఖ్యల పట్ల రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు,ఎమ్మెల్యేలు,రాష్ట్ర నాయకులు,ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోడం వెంకటేశ్వర్లు,అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు,దడువాయి సంఘం నాయకులు అంగోతు మంగీలాల్ ,ఐ ఎఫ్ టి యు హమాలీ యూనియన్ కార్యదర్శి బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి..



**కేసముద్రం, డిసెంబర్ 30, (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుల ఫోరం కేసముద్రం మండల కార్యదర్శి, మరియు తెలంగాణ రాష్ట్ర విద్యార్థి యువజన జేఏసీ పూర్వపు కన్వీనర్ దండు శ్రీనివాస్ గారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలోమాట్లాడుతూ,.దశాబ్దాల కాలంగా ఎన్నో వీరోచిత పోరాటాలు చేస్తూ ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం. ఎందరో అమరవీరులు వారి కుటుంబాలు ఆదరణ లేక అవస్థలు పడుతున్నారు వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని ఎక్స్గ్రేషియా ఉద్యోగ ఉపాధి కల్పించాలని, మరియు తెలంగాణ రాష్ట్రం కొరకు మడమతిప్పనీ పోరాటాలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారులకు ఎన్నో చట్ట వ్యతిరేక ప్రభుత్వ వ్యతిరేక కేసులు నమోదయ్యాయి ఇప్పటికి వారు ఇబ్బందులకు గురవుతున్నారు.. ఇట్టి విషయాన్ని పరిగణలోకి తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు 250 చ. గ. గజాల ఇంటి స్థలం మరియు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్న ప్రభుత్వానికి మలి దశ తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# నేడు మఠంపల్లి లో ముగ్గుల పోటీలు

**మఠంపల్లి, డిసెంబర్ 30(తరంగాలు)**
నూతన సంవత్సరం సందర్భంగా శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మఠంపల్లి శుభవార్త దేవాలయ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు గాదె జయభారత్ రెడ్డి తెలిపారు. సోమవారం సంఘ ప్రధాన కార్యదర్శి కొమ్మారెడ్డి రంజిత్ రెడ్డి తో కలసి విలేఖరులతో మాట్లాడుతూ విజేతలైన వారికి ఏడు విభాగలుగా బహుమతులు అందజేయనున్నట్లు ఆసక్తి ఉన్నవారు 9618764924,9912645226 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# మండల కేంద్రంలోని ప్రైమరీస్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఎంపిడిఓ రాములు నాయక్



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు30(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడానికి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జె రాములు నాయక్ విచ్చేశారు. మధ్యాహ్న భోజనం నిర్వహణను మరియు మెనూ ప్రకారంగా నిర్వహిస్తున్నారా, లేదా అని విద్యార్థులతో మాట్లాడి తెల్సుకున్నారు. మధ్యాహ్న భోజనం వండడానికి అవసరమైన నాణ్యతతో కూడిన సరుకులను, కూరగాయలను మరియు పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈరోజు మాదిరిగా ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజనం నిర్వహించాలని సూచించారు. దీనిలో పాల్గొన్నది పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిన్నం చిత్తరంజన్, గడ్డమీది శ్రీను, డి సంతోష మరియు మధ్యాహ్న భోజనం వండిన స్వప్న పాల్గొన్నారు.

# కూరెళ్ళ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన మండల నోడల్ అధికారి లోకేశ్వర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, డిసెంబరు 30(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజు మండల నోడల్ అధికారులు అయిన ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి మరియు వారితో పాటు మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్ గౌడ్ ఇరువురు పాఠశాలకు హాజరై మధ్యాహ్న భోజనమును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారు వండిన వంటను భోజనం చేసిన అనంతరం సంతృప్తికరంగా ఉందని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. వీరి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ మరియు ఉపాధ్యాయులు మౌనిక, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయఅధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు గా శ్రీనివాస్ ఎన్నిక



**సూర్యాపేట జిల్లా బ్యూరో,తరంగాలు**
సూర్యాపేట జిల్లా వ్యవసాయఅధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు గా మఠంపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బొలిశెట్టి శ్రీనివాస్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షురాలిగా కోదాడ వ్యవసాయ అధికారిణి రజని, ప్రధాన కార్యదర్శి గా నేరేడుచర్ల వ్యవసాయఅధికారి జావీద్,కోశాధికారి గా తుంగతుర్తి అసిస్టెంట్ డైరక్టర్ బాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా అధ్యక్షులు గా మఠంపల్లి వ్యవసాయఅధికారి బోలిశెట్టి శ్రీనివాస్ ఎన్నికపట్ల పెర్టీలైజర్ షాప్స్ యాజమాన్యం సంఘం నాయకులు వెన్న బుల్లి రెడ్డి, తోట కోటేశ్వరరావు, శ్రీనివాస్ రావ్ లు హర్షం వ్యక్తం చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన కావ్య





**జఫరగడ్ డిసెంబర్ 30(తరంగాలు)**
ఈనెల 3,4 వ తేదీలలో హనుమకొండ జిల్లా బాక్సింగ్ హాల్లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి అండర్ 19 బాల బాలికల బాక్సింగ్ పోటీలలో జఫర్గడ్ ఆదర్శ కళాశాల విద్యార్థిని.కే కావ్య సి ఈ సి రెండవ సంవత్సరం చదువుతు విద్యార్థిని అద్భుతమైన ప్రతిభ కనబరి 49 వెయిట్ కేటగిరీలో రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ (రెండవస్థానం)పొందడం జరిగింది.అందులో భాగంగా జఫర్గడ్ ఆదర్శ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీకాంత్ విద్యార్థిని కావ్యాను అభినందించి జాతీయస్థాయిలో కూడా రాణించాలని చెప్పడం జరిగింది. అలాగే విద్యార్థిని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీకాంత్, పీఈటీలు బి రాజు, ఏ శ్రీనాథ్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రిత్విక ఏషియన్ పెయింట్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి




**కేసముద్రం, డిసెంబర్ 30, (తరంగాలు)**
రిత్విక ట్రేడర్స్ వారి రిత్విక ఏషియన్ పెయింట్స్ నూతన క్యాలెండర్ ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆవిష్కరించారు. కేసముద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆవరణంలో నిర్వాహకులు పులిగిల్ల ప్రశాంత్ నిర్వహిస్తున్నటువంటి రిత్విక ఏషియన్ పేరెంట్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ను సంజీవరెడ్డి ఆవిష్కరించి, వ్యాపారం లావాదేయకంగా సాగాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,టౌన్ అధ్యక్షులు రావుల మురళి,దామర కొండ ప్రవీణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల ఎల్ల గౌడ్,చందా గోపి,పెద్ద గోనె శ్రీను మరియు అంబేద్కర్ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, యాదగిరి,బనిశెట్టి సత్తి,సామల ఉపేందర్,అసిన్, రాపాక సురేష్, వేల్పుగొండ అనిల్,సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సుల సంఖ్య పెంచాలి..



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 30(తరంగాలు):**
ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం అందించాలంటూ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యురాలు మనుల అరుణ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడలో ఆర్టీసీ డి.ఎం.కు వినతి పత్రం అందజేయడం జరిగింది. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మిర్యాలగూడ బస్టాండ్ వద్ద సంతకాల సేకరణ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు స్వాగతిస్తున్నాం. అయితే, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, గర్భిణీలు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే నూతన బస్సులు ప్రవేశపెట్టాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు కంచర్ల ఊర్మిళ, టౌన్ కమిటీ సభ్యురాలు ఒగోటి పూలమ్మ, మండల కార్యదర్శి ధరావత్ మంగ, మండల సభ్యురాలు పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి.

**-కొత్తపల్లి శివకుమార్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యపేట జిల్లా కార్యదర్శి**

**సూర్యాపేటజిల్లాబ్యూరో, డిసెంబర్ 30(తరంగాలు)**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్రమంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అవమానపరిచిన అమిత్ షాను వెంటనే భర్త రఫ్ చేయాలంటూ వామపక్షాల పిలుపుమేరకు సోమవారం సూర్యాపేటలోని ఖమ్మం ఎక్స్ రోడ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.అనంతరం సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులు, భారతదేశాన్ని హిందూ రాజ్యాంగా మార్చాలని కుట్రలు పన్నుతున్నారని, అందులో భాగంగా ఒక్కొక్క మంత్రి ఒక్కొక్క రకంగా వ్యాఖ్యానాలు చేస్తూ, ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని అన్నారు. ఒకసారి రామ మందిరం అని, మరోసారి క్రిష్ణ జన్మస్థానమని, ఇంకొకసారి అంబేద్కర్ని అవమానిస్తూ వ్యాఖ్యానాలు చేస్తున్నారని ఆరోపించారు.అంబేద్కర్ పేరును మాటిమాటికి వల్లించడం ఫ్యాషన్ అయిపోయింది అంటూ %శీ%పార్లమెంటులో అమిత్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.అంబేద్కర్ ను స్మరిస్తే కనీస హక్కులైన దక్కుతాయని, మరి రామున్ని స్మరిస్తే ఏం వస్తుందో చెప్పాలని సవాల్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యానాల ద్వారా రాజ్యాంగం లోని కనీస ప్రాథమిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాయాలను చూస్తుందని ఆరోపించారు. ఇలాంటి ఆలోచనలు వెంటనే మానుకోవాలని లేనియెడల రాబోయే పరిణామాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అమిత్ షాను భర్తరఫ్ చేసేంతవరకు దేశవ్యాప్తంగా ఉద్యమాలు కొనసా గిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య,పార్టీ జిల్లా నాయకులు వాస పల్లయ్య,టియుసీఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి సంతోషి మాత, కోశాధికారి జయమ్మ,పార్టీ డివిజన్ నాయకులు ఎస్కే.సయ్యద్,పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, మోహన్,మరియమ్మ, మాలంబి, తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జయప్రదం చేయండి.

**సూర్యాపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 30(తరంగాలు)**
హెూప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు దైద వెంకన్న ఆధ్వర్యంలో భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకల బ్రోచర్ను హైదరాబాద్ తార్నాకలో ఎస్వీ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ కార్యాలయం లో చైర్మన్ మాదిరెడ్డి అనిల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హెూప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ బ్రోచర్లను ఆవిష్కరించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయులుగా గొప్ప సంఘసంస్కర్తగా కవయిత్రిగా రాణించారు నిమ్న జాతుల బాలబాలికల విద్య కోసం ఎన్నో పాఠశాలను స్థాపించి విద్య నేర్పారు నాటి కాలంలో విద్యకు దూరంగా ఉన్న బడుగు బలహీన వర్గాలకు చెందిన బాల బాలికలకు విద్యా దానం చేశారు. సమాజంలో మూఢనమ్మకాలను పారదోలి వెలుగులను నింపిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ విద్యా దానం చేసిన మహనీయురాలు తన జీవితాన్ని త్యాగం చేశారు జనవరి 5 2025 ఆదివారం న చిక్కడపల్లి నందు




త్యాగరాయ గానసభ హైదరాబాద్ లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు రెండు తెలుగు రాష్ట్రాలలో పలు రంగాలలో విశిష్ట సేవలు అందించిన కవులు కళాకారులు సాహితివేత్తలు జర్నలిస్టులను సామాజిక కార్యకర్తలను ఘనంగా సన్మానించబడును ఈ కార్యక్రమంలో ఎస్వీ కన్స్ట్రక్షన్స్ డెవలపర్స్ డైరెక్టర్ యాకరి మధుసూదన్ రావు వల్లూరి ఫౌండేషన్ అధ్యక్షులు వి ఆర్ శ్రీనివాసరాజు జాల మాజీ సర్పంచ్ రాగూర్ ప్రతాప్ సింగ్ టి దేవదానం ప్రోగ్రాం ఆర్గనైజర్ పుట్టల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్,30డిసెంబర్,తరంగాలు:**
సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి ఆవాంనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటన విడుదల చేసారు.డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్,టాస్క్‌ఫోర్స్, క్రైమ్,షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు.ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటలలోపు ముగించుకోవాల్సి వుంటుందని,ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు,వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని,అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి




కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుందని,ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని,వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని,రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రై సిటితో పాటు, గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని అన్నారు. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని, పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.ఈ వేడుకలను ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# జై కిసాన్ రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఏఎంసి చైర్మన్ గంటా సంజీవరెడ్డి

**కేసముద్రం,డిసెంబర్ 30,(తరంగాలు)**
కేసముద్రంలో జై కిసాన్ రైతు పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి మార్కెటింగ్ సంఘం లిమిటెడ్ వార్షిక క్యాలెండర్ ను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆ రైతు సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేకమంది వ్యవసాయంపై ఆధారపడుతున్నారని, కొందరు రైతులు కలిసి సంఘాలుగా ఏర్పాటు చేసుకొని వ్యవసాయాన్ని అభివృద్ధి పదంలో నడపడం చాలా గొప్ప విషయమని అన్నారు.మన రైతులకు అందుబాటులో దేశ ప్రఖ్యాతిగాంచిన వ్యవసాయ మార్కెట్ మన ఈ కేసముద్రం ప్రాంతంలో ఉన్నదని,అట్టి మార్కెట్ రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ,వారు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర కల్పిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,రైతు సంఘం నాయకులు,ట్రేడర్లు సమన్వయంతో పనిచేసి రైతును అభివృద్ధి పథంలో



పయనించేలా చేయాలని అభిలాషించారు. అలాగే రైతులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను సద్వినియోగం చేసుకొని, తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షులు సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మూల భూలోక రెడ్డి ప్రధాన కార్యదర్శి గండి శ్రీనివాస్ సహాయ కార్యదర్శి వంగాల కొమ్మల రెడ్డి ,కోశాధికారి కొమ్మాల జహిందర్ రెడ్డి మరియు సంఘం బాధ్యులు మార్తినేని పాపారావు, కొమ్మాల జహిందర్ రెడ్డి, ఆకుల సుధాకర్ కాంతల వెంకట్ రెడ్డి, బొబ్బల మహేందర్ రెడ్డి, బొడ్డు బిక్షం, చెన్నూరి అమరేందర్ రెడ్డి వేం వీరారెడ్డి ఎడవెల్లి వెంకట్ రెడ్డి... తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో సూర్యాపేట జిల్లా పోలీస్ పనితీరు అమోఘం

**-ప్రజల భాగస్వామ్యంతోనే నేరాల కట్టడి**
**-పోలీసులు పారదర్శకంగా పనిచేయాలి.. ప్రజలకు అందుబాటులో ఉండాలి**
**-సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**సూర్యాపేటజిల్లా బ్యూరో, డిసెంబర్ 30(తరంగాలు)**
ప్రజల భాగస్వామ్యతోనే నేరాలను అరికట్టవచ్చని, పోలీసులు పారదర్శకంగా పనిచేయాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చెప్పారు.
సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశం నిర్వహించి జిల్లా పోలీసు వార్షిక నివేదికను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా పోలీసు స్నేహపూర్వక పోలీస్ విధానం అవలంబిస్తూ బాధ్యతాయుతంగా పారదర్శకంగా పనిచేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి శాంతి భద్రతల పరిరక్షణలో బాగా కృషి చేస్తున్నాం అని చెప్పారు. ఈ సంవత్సరం బాగా పని చేశామని, పోలీసు నిధుల నిర్వహణలో నేరాల నివారణలో ప్రజలు పౌరుల భాగస్వామ్యమై పోలీసులకు సహకరించారు అని ఎస్పీ తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 2023 సంవత్సరంతో పోలిస్తే 2024 సంవత్సరం నందు నేరాలు సమానంగా నమోదైనప్పటికీ కొంతమేర తగ్గుదల ఉన్నదని తెలిపారు. ఈ సంవత్సరం డయల్ 100 కు ఫోన్ కాల్ ద్వారా 34950 ఫిర్యాదులు రాగా సగటున 6 నిమిషాల్లో బాధితులకు పోలీసు సేవలు అందించాం అన్నారు. 2023 నందు 7244 కేసులు నమోదు కాగా 2024 సం.లో 7178 కేసు నమోదైనాయి అన్నారు. వీటిలో భౌతిక దాడులు 796 కేసులు, రోడ్డు ప్రమాదాలు 609 కేసులు, మహిళా సంబంధిత నేరాలు 557 కేసులు, మద్యం అక్రమ రవాణా అక్రమ అమ్మకాలు 434 కేసులు, దొంగతనాలు 536 కేసులు, వంచన మోసాలు 325 కేసులు, సైబర్ నేరాలు 205 కేసులు గా నమోదైనాయి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టాలను జూలై నెల నుండి జిల్లాలో అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు కొత్త చట్టాల క్రింద 3513 కేసులు నమోదు చేశామని మొదటి కేసును గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నందు నమోదు చేయడం జరిగిందని అన్నారు. సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, ఈ సంవత్సరం 1212 ఫిర్యాదు లాగా 2005 కేసులు నమోదు చేశామని, సైబర్ మోసాల ద్వారా మోసానికి గురైన 7.83 కోట్ల రూపాయల నుండి సుమారు 40 లక్షల వరకు బాధితులకు రిఫండ్ చేశామని, 1.16 కోట్ల రూపాయలను బ్యాంక్ లలో హోల్డ్ చేయించాం అన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ బాగా పెంచడం జరిగిందని, 38 గంజాయి కేసుల్లో 318 కేజీల గంజాయిని సీజ్ చేసి 135 మందిని జైలుకు పంపించామన్నారు. గత సం.తో పోలిస్తే గంజాయి కేసుల్లో ఎక్కువ మందిని అరెస్టు చేశాం అన్నారు. ప్రజా పంపిణీకి చెందిన బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి ఈ సంవత్సరం 178 కేసులు నమోదు చేసి 3200 క్వింటాల బియ్యం సీజ్ చేశామని వెల్లడించారు. బియ్యం అక్రమ రవాణకు సంభందించి 2023 సంవత్సరం తో పోలిస్తే 2024 సం.లో 160% ఎక్కువగా పిడిఎస్ రైస్ కేసులు నమోదు చేసి 193% ఎక్కువగా బియ్యం సీజ్ చేశాం అన్నారు. 289 మందిని రిమాండ్ కు తరలించామని, ఇద్దరిపై పిడి యాక్ట్ నమోదు చేశాం అన్నారు.ఇసుక అక్రమ రవాణాలో 522 కేసులు బుక్ చేసి 650 మందిని అరెస్ట్ చేశామన్నారు. గేమింగ్ యాక్ట్ సంబంధించి 54 కేసులు నమోదు చేసి 313 మందిని అరెస్ట్ చేశామన్నారు. ప్రతిరోజు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ 236289 ఈ చలాన్ కేసులు నమోదు చేసి 7.53 కోట్ల రూపాయలు జరిమానా విధించడం జరిగినదన్నారు. అలాగే వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకపోయినా, డామేజ్ అయిన దానికి సంబంధించి 11321 కేసులు నమోదు చేసి 26 లక్షల 64 వేల రూపాయలు జరిమానా వేయించడం జరిగింది అన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 12,940 మందిపై కేసులను నమోదు చేసి 66 లక్షల 97 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని వివరించారు.జిల్లాలో గత సంవత్సరం 122 తీవ్రమైన నేరాలు నమోదు కాగా ఈ సంవత్సరం 36% పెరిగి 167 కేసులు నమోదయ్యాయి అని, ఈ 166 కేసుల్లో కేసుల్లో 151 కేసులు 90 శాతం చేదించి నేరాలకు పాల్పడిన వారిని రిమాండ్ కు తరలించామని తెలిపారు. దొంగతనాలకు సంబంధించి ఈ సంవత్సరం 536 కేసులు నమోదయాయని వీటిలో 63% కేసులు 338 కేసు సేదించి 45% 2 కోట్ల 20 లక్షలు సొమ్ము రికవరీ చేశామన్నారు. వివిధ రూపాల్లో పోగొట్టుకున్నటువంటి మొబైల్స్ సంబంధించి 1780 ఫిర్యాదులు రాగా అందులో 1140 (65%) మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. నేరాల్లో శిక్షల అమలుకు సంబంధించి ఈ సంవత్సరం 1082 కేసులు వాదనకు రాగా 32 కేసుల్లో 24 మందికి జైలు శిక్షలు అమలు అయ్యాయని, వీటిలో ఆరుగురికి జీవిత ఖైదు, ఇద్దరికీ 15 సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ 10 సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ ఐదు సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ మూడు సంవత్సరాల పైబడి శిక్ష, ఇద్దరికీ ఒక సంవత్సరం పైబడి శిక్ష, మరో ఎనిమిది మందికి సంవత్సరంలోపు శిక్షలు అమలు అయ్యాయని తెలిపారు. కోర్టు మానిటరింగ్ లో సమన్వయంగా బాగా పనిచేస్తున్నామని తెలిపారు. లోక్ అదాలత్ లో 38298 పెట్టీ కేసులను పరిష్కరించామని చెప్పారు.రోడ్డు ప్రమాదాలకు సంబంధించి గత సంవత్సరం 573 కేసుల్లో 257 మంది మరణించగా ఈ సంవత్సరం 609 కేసుల్లో 262 మంది మృత్యువాత పడ్డారని, ఈ మృత్యువాత పడ్డ వారిలో 320 కేసుల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై 151 మందిమృత్యువాత పడ్డారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, వీటి నివారణకు ప్రణాళిక పరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ వివరించారు. మహిళా భద్రతకు సంబంధించి జిల్లాలో స్థానిక పోలీసులతో కలిసి షీ టీమ్స్, భరోసా సెంటర్స్ పనిచేస్తున్నాయని అన్నారు. ఈ సంవత్సరం షీ టీమ్స్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 165 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, 2023 నందు షీ టీమ్స్ కి 141 ఫిర్యాదులు రాగా ఈ సంవత్సరం ఫిర్యాదులు తగ్గి 75 ఫిర్యాదులు వచ్చాయని, 135 ఫ్యామిలీ కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. షీ టీం సిబ్బంది ప్రజల్లో తిరుగుతూ 98 పెట్టి కేసులను నమోదు చేశారని తెలిపారు. భరోసా సెంటర్ ద్వారా 132 మందికి కౌన్సిలింగ్ ఇచ్చి 81 కేసుల్లో వైద్య సదుపాయము అందించారు అన్నారు.ఆపరేషన్ ముస్కాన్ స్మైల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలు, లేబర్ అడ్డాలు, హోటల్స్, లాడ్జిలనుంది షాప్స్ నందు పనిచేస్తున్న 236 మంది బాలురులను, 43 మంది బాలికలను సంరక్షించడం జరిగిందని వెల్లడించారు. మహిళా కేసులకు సంబంధించి గత సంవత్సరం 5503 కేసులు నమోదు కాగా ఈ సంవత్సరం 557 కేసులు నమోదయ్యాయని, వేధింపుల కేసులు, అత్యాచారం కేసులు పెరిగినాయని చెప్పారు. పోలీసు ప్రత్యేక చర్యల వల్ల ఈ సంవత్సరం ఈవ్ టీజింగ్ కేసులు 18 శాతం తగ్గాయన్నారు.సమాజంలో గొడవలకు, నేరాలకు పాల్పడతారని ముందస్తుగా 344 కేసుల్లో 1888 మంది అనుమానితులను బైండోవర్ చేశామని తెలిపారు. సామాజిక అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ గత సంవత్సరం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో 240 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, 2024 సంవత్సరం నందు 360 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పి మేక నాగేశ్వరరావు, ఏఆర్ అదనపల్లి జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి రవి, నరసింహా, సిఐలు వీర రాఘవులు, రాజశేఖర్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# గణపేశ్వరాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం.



**పాలేరు ఆర్సీ 30డిసెంబర్ (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలోని. గ్రామ ,మండలంలోని శ్రీ గణపేశ్వరాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మంగళవారం తెలంగాణ రాష్ట్రరెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల, మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపులి లికార్యాలయం ఇంచార్జ్ శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరవుతున్నారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,మీడియా మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాము...

# శ్రీస్వామి వారికి నిత్యకళ్యాణం



**మఠంపల్లి, డిసెంబర్ 30(తరంగాలు)**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి దేవాలయంలో సోమవారం శ్రీలక్ష్మి నరసింహస్వామి వారికి నిత్యకళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మి నరసింహమూర్తి, ఆంజనేయచార్యులు వార్లచే నిర్వహించడం జరిగింది.

# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి..

**-వామపక్ష పార్టీల నిరసన**



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 30(తరంగాలు):**
తెలంగాణ వామపక్ష పార్టీలు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాయి. అంబేద్కర్‌ను అవమానించినందుకు ఆయనను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని వామపక్ష జాతీయ కమిటీలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో, హైదరాబాద్‌లోని నారాయణగూడ వైఎంసీఏ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.పి.ఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి, ఎం.సి.పి.ఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, ఎం.సి.పి.ఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు మేత్రి రాజశేఖర్, పోతుగంటి కాశి, ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు భరత్, ఎం.డి. మోషిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, గాదెగోని రవి మాట్లాడుతూ, అంబేద్కర్‌ను అవమానించడం దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసినట్లే. అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా వామపక్ష పార్టీలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, అమిత్ షా ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు కోరారు.

## కూసుమంచి మండల ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు....



**పాలేరు ఆర్సీ. 30డిసెంబర్(తరంగాలు)**
ఆ నేను నియోజకవర్గ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు తెలియ జేయునది . కూసుమంచి ఎస్ఐ నాగరాజు. నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 30, 31, జనవరి 01, రాత్రి వేళలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ,మైనర్ డ్రైవింగ్ చేసిన, రాత్రి పూట ఓవర్ స్పీడ్ మరియు ర్యాష్ డ్రైవింగ్ చేసిన, ట్రిపుల్ రైడింగ్ చేసినవారి పైన కఠినమైన చర్యలు తీసుకోబడును, అదేవిధంగా ముందస్తుగా ఎలాంటి పర్మిషన్ లేకుండా డీజే లు. పెట్టడం గాని ,రోడ్ల పైన కేకులు కట్ చేసి బాంబులు కాల్చడం గాని, రోడ్డుపైన మద్యం సేవించడం . చేస్తే చట్టపరంగా వారిపై కేసులు నమోదు చేసి చర్య తీసుకో బడును.అందరూ తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా క్షేమంగా నూతన సంవత్సరాన్ని జరుపుకోవాలని కోరుకుంటూ ముందస్తుగా మరొకసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు.

# సూర్యాపేట్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేటజిల్లా బ్యూరో డిసెంబర్30 (తరంగాలు)**

సూర్య పేట్ రెవెన్యూ ఉద్యోగలు సోమవారంమధ్యానం టి జి టి ఏ, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ టి జి ఆర్ ఎస్ ఏ ఆధ్వర్యంలో రెవిన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం బాణాలు రాంరెడ్డి అధ్యక్షతన జరిగినది.ఇట్టి కార్యక్రమానికి అందరు రెవెన్యూ ఉద్యోగులు ఆఫీస్ సభ ఆర్డినేట్ నుండి తహసీల్దార్ వరకు అదేవిదంగా పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులు వి ఆర్ ఓస్ పూర్వ వి ఆర్ ఏ లు హాజరైనారు.తమ తమ సమస్యలు విన్న వించుకోవడమే కాకుండ ఈ సంవత్సర కాలంలో మనం సాధించుకున్న విజయాలను గుర్తుచేసుకున్నారు. రైతుల కోణంలో భూభారతి-2024 చట్టం ,గ్రామనికో రెవిన్యూ ఉద్యోగి తీసుకోచ్చిన్న తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ సంఘము యొక్క అధ్యక్షులు అయిన లచ్చిరెడ్డి కృషిని అభినందించడం జరిగింది. మరియు ఇట్టి సమావేశం లో సూర్యాపేట జిల్లా టి జి ఆర్ ఎస్ ఏ జిల్లా




అధ్యక్షులు గా రాంరెడ్డిని అలాగే జనరల్ సెక్రటరీ గా బి. కంట్లమయ్య గారిని ఎన్నుకోవడం జరిగింది ఈయొక్క కార్యక్రమానికి వి. లచ్చిరెడ్డి డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్,చైర్మన్ తెలంగాణ ఉద్యోగుల జె ఏ సి , రామకృష్ణ సెక్రటరీ డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్, ఎస్ .రాములు డి జి టి ఏ స్టేట్ ప్రెసిడెంట్, రమేష్ పాక జనరల్ సెక్రటరీ , పూల్ సింగ్ సెక్రటరీ జనరల్ , బి.రాంరెడ్డి టీజీఆర్ ఎస్ ఏ స్టేట్ ప్రెసిడెంట్,వి.భిక్షం స్టేట్ సెక్రటరీ టి జి ఆర్ ఎస్ ఏ , వేనుమాధవరావు ఆర్ డి ఓ సూర్యాపేట, వివిధ మండలాల తహశీల్దార్లు డిప్యూటీ తహశీల్దార్లు పాల్గోన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలకు హాజరైన సీపీఐ నాయకులు

-గైగొళ్ళపల్లి గ్రామ శాఖ...





**పాలేరు ఆర్సీ. 30డిసెంబర్ (తరంగాలు).**

భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల సందర్భంగా.. సోమవారం నల్గొండ పట్టణంలో రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన గైగొళ్ళపల్లి గ్రామ శాఖ,ఈ సందర్భంగా బహిరంగ సభకు సీపీఐ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. నాయకులు మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాల కాలంలో అలుపెరుగని పోరాటాలు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ కృషి చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నరసింహ, జిల్లా సమితి సభ్యులు మల్లేష్, మండల సహాయ కార్యదర్శి లింగయ్య, నాయకులు ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంస్థల కాంట్రాక్టు పనులన్నింటిలో బీసీలకు రిజర్వేషన్ లు కేటాయించాలని బీసీ నేత లింగంగౌడ్ డిమాండ్



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 30(తరంగాలు):**

ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన కాంట్రాక్టులన్నింటిలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో చిన్న కాంట్రాక్ట్ పనుల నుండి పెద్ద పెద్ద కాంట్రాక్ట్ పనులన్ని కేవలం రెండు మూడు సామాజిక వర్గాలకు చెందిన వారికే కేటాయిస్తున్నారని 50% ఉన్న బీసీలకు ఎలాంటి న్యాయం జరగడం లేదన్నారు.మంత్రులు,ఎంఎల్ఏ లు కూడా బీసీలను ప్రోత్సహించడం లేదన్నారు.వచ్చే నూతన సంవత్సరం లోనైనా బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్నం. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌడుగు మహేష్ యాదవ్ పాలకూరి కిరణ్ చందు అనంతుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

-వర్ధన్నపేట ఎస్ఐ భూక్యా చందర్




**వర్ధన్నపేట ప్రతినిధి ,30డిసెంబర్,తరంగాలు :**

వర్ధన్నపేట మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఎస్ఐ భూక్యా చందర్ కోరారు.ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ చందర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ర్యాష్ బైక్ డ్రైవింగ్,త్రిబుల్ రైడింగ్ చేయడం,ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం,రాకపోకలకు అంతరాయం కలిగించడం,డీజే స్పీకర్లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం,రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం,మాదక ద్రవ్యాలు (డ్రగ్స్),గంజాయి సేవించడం వంటి అసాంఘిక పనులకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఇలాంటి వాటిని అరికట్టడానికి తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచి పర్యవేక్షిస్తామని ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై వెల్లడించారు.వర్ధన్నపేట మండల ప్రజలకు ఎస్ఐ చందర్ ముందస్తుగా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని..





-డీఎస్పీ రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 30 (తరంగాలు):**

మిర్యాలగూడలో వార్షిక తనిఖీలలో భాగంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ను డీఎస్పీ రాజశేఖర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పోలీస్ కిట్లు, కేసు రికార్డులను పరిశీలించిన డీఎస్పీ, కేసుల పరిష్కారంలో వన్ టౌన్ స్టేషన్ సిబ్బంది కృషిని అభినందించారు.డీఎస్పీ మాట్లాడుతూ, నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అందరూ సహకరించాలి. రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు. డీజే ఏర్పాట్లకు ఎలాంటి అనుమతులు లేవు. వేడుకలలో భాగంగా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం, అని హెచ్చరించారు.31వ తేదీన జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం ప్రత్యేక తనిఖీలు చేపడతామని, ప్రభుత్వ నిర్ణయించిన సమయానికి వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, మిగతా షాపులు మూసివేయాలని సూచించారు.ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు.అంతేకాక, మిర్యాలగూడ వన్ టౌన్ స్టేషన్ సిబ్బంది ఇటీవల నకిలీ పత్తి విత్తనాలను విక్రయించే ముఠా సభ్యులను అరెస్ట్ చేసి, 260 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను డీఎస్పీ మీడియాకు వెల్లడించారు.మరిన్ని వివరాలకు ప్రజలు పోలీస్ సిబ్బందిని అనుసరించి సహకరించాలని కోరారు.

## నూతన సంవత్సర వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి

-మధిర టౌన్ ఎస్ఐ సంధ్య

-వేడుకల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

మధిర టౌన్: నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలనీ, ప్రమాదాలకు దూరంగా ఉంటూ అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలనీ,పోలీసు వారి సూచనలు పాటించాలని ఎస్సై సంధ్య సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగాకుండా పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీస్ నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.కొన్ని ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని, అలాగే ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసుల నిబంధనలునూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయి. పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి.మైనర్స్ కు వాహనాలు ఇవ్వకూడదు. టపాసులు,డీజే లు నిషేధించబడ్డాయి. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం,వాహనాలు వేగంగా నడపకూడదు. రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయ కూడదు.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు. ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు.వీధి దీపాల పై రాళ్లు వేయకూడదు. వాహనాలు స్పీడ్ గా నడపకూడదు. బైక్ రేసింగ్ చేయకూడదు.త్రిబుల్ రైడింగ్ చేయకూడదు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదు.శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడుతుంది. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్,గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో బంద్ చేయాలి. మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు చట్టపరంగా కేసులు అవుతాయి.నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు,అపరిచితులతో వ్యక్తిగత సమాచారం,బ్యాంక్ అకౌంట్ వివరాలు,పిన్ నబర్స్ లు ఇవ్వవద్దు.అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అత్యవసర సమయంలో పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి ఎస్సై సంధ్య అన్నారు.

# భూ భారతి తో భూ సమస్యలు మొత్తం పరిష్కారం కావు

-సమగ్ర భూ సర్వే చేపట్టాలి

-మంత్రి వర్గ ఉప సంఘం సమావేశాలు పేరుతో రైతు భరోసా జాప్యం తగదు

-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:-**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి 2024 కేసిఆర్ ప్రభుత్వం రూపొందించిన ధరణి -2020 కంటే మెరుగైన ఆర్వో ఆర్ గా ఉండవచ్చు కానీ భూ సమస్యలు మొత్తం పరిష్కారం చేయలేదు అని,సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యలు కు సమగ్ర పరిష్కారం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.సోమవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో లో భూములు సమగ్ర సర్వే నిజాం కాలంలో జరిగింది అని అప్పటి నుంచి భూములు అనేక మంది చేతులు మారి పట్టా ఒకరు పేరుతో ఉండి సాగులో మరొకరు ఉన్న పరిస్థితుల్లో సమగ్ర సర్వే చేసి అనుభవం ఆధారంగా హద్దులు నిర్ణయించి ప్రతి కమతానికీ భూధార్ నెంబర్ ఇచ్చి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు.కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ ఆహ్వానించే పరిణామం అన్నారు.అనుభవదారు కాలం తోపాటు కౌలు రైతుల గుర్తింపు కూడా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది అన్నారు.రైతు భరోసా విధివిధానాలు రూపకల్పన పేరుతో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశాలు పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని రాంబాబు డిమాండ్ చేశారు, శాటిలైట్ చాయా చిత్రాలు ఆధారంగా రైతు భరోసా ఇవ్వడానికి వానాకాలం పంట, రబీ సీజన్లో పంట ఎలా పరిగణలోకి తీసుకుంటారు అని అన్నారు,స్తానిక వ్యవసాయ అధికారులు సాగు సర్వే ప్రకారం రైతు భరోసా రెండు సీజన్ లో తక్షణమే విడుదల చేసి రైతుల బ్యాంకు ఎకౌంటు కు జమచేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు,వాసిరెడ్డి ప్రసాద్,దుగ్గి కృష్ణ,సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు,రచ్చా నరసింహారావు,బిక్కసాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని

-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ ..ఖమ్మం కమిషనరేట్ లో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సున్నితమైన ప్రాంతాలలో పోలీసు పికెట్‌లతో పాటు మతపరమైన ప్రార్థనా స్థలాలు, ప్రధాన రహదారులు,సినిమా థియేటర్లు,లకారం ట్యాంక్‌బండ్, వెలుగుమట్ల అర్బన్ పార్కు తదితర పబ్లిక్ పార్కుల్లో పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ సైడ్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్ తగ్గించేందుకు ప్రధాన రహదారులపై వెహికల్ చెకింగ్ నిర్వహించాలని, బాణసంచా పేల్చడాన్ని నిషేధించాలి.. పోలీస్ అధికారులకు ఆదేశించిట్లు తెలిపారు.నూతన సంవత్సర వేడుకల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని నూతన సంవత్సర మొదటి రోజు ఏ కుటుంబం విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు,మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు,బైక్స్/ కార్లను ఇస్తే అయా వాహనాలను నిర్లక్ష్యంగా లేక మద్యం,మత్తు పదార్థాలు సేవించి నడపడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విషయంలో తల్లితండ్రులు అప్రమత్తతో ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డ్రంకెన్ డ్రైవింగ్ తనిఖీలు తో పాటు ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.కాబట్టి 31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంట తరువాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ ఉండే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.దయచేసి ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంటలోపు పూర్తిచేసుకుని ఇళ్లకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా,ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.పూర్తి శాంతియుత,ఆహ్లాదకరమైన వాతావరణం లో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.అత్యవసర సమయంలో డయల్ 100 చేయాలని సూచించారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జే. కోటేశ్వర్ రావు తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని,తనకు అవుట్సోర్సింగ్ లో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.కూసుమంచి మండలం పోచారం గ్రామానికి చెందిన కె. రమేష్ తన తాత పోచారం గ్రామానికి వి.ఆర్.ఏ. గా పనిచేసి ఆ ఉద్యోగం తన తండ్రికి ఇచ్చారని, ప్రస్తుతం తన తండ్రికి ఆరోగ్యం బాగా లేనందున ఈ ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన డి.మల్లిఖార్జున్ రావు గత పది సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్నానని,2021 లో అనారోగ్య కారణంగా పంచాయతి కార్యదర్శికి లేఖ రాసి సెలవు తీసుకున్నానని, ప్రస్తుతం తనకు గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం 43వ డివిజన్ ఎన్.ఎస్.పి.రోడ్డుకు చెందిన ఎం.రమాదేవి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి,వివిధ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏవో అరుణ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**తరంగాలు కుత్బుల్లాపూర్**




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరి గుట్ట వెంకటేశ్వర్ నగర్ బాపూజీ హై స్కూల్ లో 2004-2005 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒక చోటు చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాల అనంతరం తమ 20 సంవత్సరాల జీవిత ప్రయాణాన్ని గురువులతో పంచుకున్నారు.నాడు గురువు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు.తమకు పాఠాలు చెప్పిన గురువులు అనిత, చంద్రకళ, మేఘమాల, వైదేహి, అరుణ, జయమ్మ, లత, రమా, వసంత, తిరుపతిరెడ్డి, సుధీర్, మేరీ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులను తీసుకున్నారు.

# పాల్వంచలో మహిళాశక్తి క్యాంటీన్ ప్రారంభం

-రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పాల్వంచ మున్సిపాలిటీ ఆవరణలో జరిగిన మహిళాశక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.సత్యసాయి స్వయం సహాయక బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళాశక్తి క్యాంటీన్ ను శనివారం కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించగా కొత్వాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక బృందాలకు క్యాంటీన్ లు ఏర్పాటు చేసి ప్రత్సహిస్తుదన్నారు.

# ఖమ్మం జిల్లా కూసుమంచి హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

-ఖమ్మం హైవే పై కారు ఫల్టి

-అతివేగంతో డివైడర్ నీ ఢీకొట్టిన కార్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు జాతీయ రహదారి ఫ్లైఓవర్ పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంతో ఒక కారు డివైడర్ ఢీకొట్టి మూడు పల్టీలు కొట్టి అటువైపుగా వస్తున్న కారుకు ఢీ కొట్టింది.కార్లలో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ గ్రాడ్యుయేట్ వ్యవసాయ విస్తరణ రాష్ట ఆర్గనైజింగ్ సెక్రటరీగా అబ్దుల్ సమీ



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 30(తరంగాలు):**
హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర గ్రాడ్యుయేట్ వ్యవసాయ విస్తరణ 7వ వార్షిక సమావేశంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన అబ్దుల్ సమీ కి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు, అబ్దుల్ సమీ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ వ్యవసాయ విస్తరణ అధికారులుకు ఏ సమస్య వచ్చినా నేను పరిష్కారానికి దారి చూపిస్తానని, అదేవిధంగ నా యొక్క ఎన్నికకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై రాజ్య సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా బర్తరఫ్ చేయాలి.



**సూర్యాపేటజిల్లాబ్యూరో, డిసెంబర్30(తరంగాలు)**
భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ను ఉద్యేషించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బిజేపి పాసిస్టు విధానాలపై విస్తృతమైన కరపత్రం ప్రచారం సీఐటీయూ జిల్లా కమిటి ఆధ్వర్యంలో సోమవారం ప్రజలు ,ఉద్యోగ, కార్మికుల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ ఏరియాలో, బస్సుల్లో ప్రయాణికుల్లో కూడా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు మాట్లాడుతూ 75 ఏండ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను ఉధ్యేషించి పదే పదే అంబేద్కర్ అని చెప్పటం ప్యాసనై పోయిందని, అదేదో భగవంతున్ని పేరు ఉచ్చరించిన స్వర్గ లోకం లో స్థానం దొరుకుతుందని అని చెప్పడం చూస్తే మనువాద సిద్దాంతాన్ని భారత ప్రజల పై రుద్దే ప్రయత్నం బిజెపి చేయటం దారుణమైందని నెమ్మాది అన్నారు.డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ పేరు ను ఉచ్చరించడమే నేరమన్నట్లుగా బిజేపి మంత్రులు అసహనం వ్యక్తం చేయటం వారి మనువాద వైఖరికి నిదర్శనమన్నారు. ఆమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై దేశా వ్యాపితంగా నిరసనలు వెల్లువెత్తాయనీ, అయినా బిజేపి వైఖరిలో కాసింత కూడ ప్రాయశ్చిత్తం కనపడడం లేదనీ, అంతేకాకుండా ప్రతీ పక్షాలపై ఎదురు దాడులు చేయటం అన్యాయము అన్నారు.ఇప్పటికైనా మోది ప్రభుత్వం కేంద్ర మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలనీ నెమ్మాది డిమాండు చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అద్యక్షుడు ఎం రాంబాబు, శ్రామిక కన్వీనర్ చెరుకు యాక లక్ష్మి, కే కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,వీరబోయినా రవి, లక్ష్మణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ ఎక్స్ ఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి







**-ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ రేమా రాజేశ్వరి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రాష్ట్ర వ్యాప్తంగా బాల కార్మికులు,తప్పిపోయిన పిల్లలను గుర్తించడం,అక్రమ రవాణా కు గురైన చిన్నారులను రక్షించి, వారికి పునరావాసం కల్పించేందుకు చేపడుతున్న 'ఆపరేషన్ స్మైల్'ఎక్స్ ఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ రెమా రాజేశ్వరి అన్నారు. 2025 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించే పదకొండవ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా జిల్లాల పోలీసు,మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమం, కార్మిక, విద్య, ఆరోగ్య శాఖలు,చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, ఎన్జీవోస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుండి అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ మాట్లాడుతూ... బాలకార్మికులు,చిన్నారుల దుర్భర స్థితిలో ఉండే ప్రాంతాలను తెలుసుకొని వాటిని బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి చిన్నారులను విముక్తి కలిగించాలన్నారు. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు,ట్రాఫిక్ కూడళ్లు,మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు,టీస్టాళ్ళు, దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఆపరేషన్ స్మైల్ లో చైల్డ్ ట్రాక్ పోర్టల్, ముఖ కవళికలను గుర్తించే దర్పణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సత్ఫలితాల నిచ్చిందని అన్నారు. అనేక మంది తప్పిపోయిన పిల్లలను దర్పణ్ అప్లికేషన్ సాయంతో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు. ఇతర రాష్ట్రాల చిన్నారుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు.పిల్లలను అక్రమంగా తరలించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారని అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో చిన్నారులను రక్షించేందుకు ఒక్కొక్క డివిజన్ లో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్,ఇద్దరు ఏఎస్సై ఇద్దరు కానిస్టేబుళ్ళ (మహిళా అధికారితో సహా)తో కూడిన ఐదుగురు సభ్యులతో కూడిన బృందాలు తనిఖీలు చేస్తున్నట్లు అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ తెలిపారు. మైనర్లను ఇంటి పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని అన్నారు.

# ఖమ్మం అంబేద్కర్ భవనంలో ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి,అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం





**-తూరుగంటి అంజయ్య మాదిగ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం అంబేద్కర్ భవన్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సంఘాల ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథులు గా సాంస్కృతిక రథసారధి గిద్దె గళం అధినేత గిద్దె రామ నరసయ్య మాదిగ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగలు హాజరై మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ప్రధాన డిమాండ్ తో ఫిబ్రవరి 3వ తేదీన హైదరాబాదులో వెయ్యి గొంతులు..లక్షలాది డప్పుల మాదిగల మహా ప్రదర్శన జయప్రదం చేయాలనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేంతవరకు ఈ రాష్ట్రంలో ఎటువంటి నియామకాలు చేపట్టవద్దని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అందుకోసం వేలాది గొంతులు లక్షలాది డబ్బులతో మాదిగ,పీడిత కులాల కళా బృందాలతో,ప్రతి మాదిగ పల్లెలో కాళ్లకు గజ్జ కట్టి, మాదిగ డప్పు చప్పులతో వివిధ కళారూపాలతో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తామని తెలియజేశారు. అందుకు జనవరి 3న ఖమ్మం అంబేద్కర్ చౌరస్తాలోమాదిగ కళాబృం లతో పెద్ద ఎత్తున మాదిగ



కళా చైతన్య రధాలు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని వారు తెలియజేశారు జనవరి 6 తారీఖున ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంగా వేలాదిమంది ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల కార్యకర్తలతో జిల్లా సదస్సులు ఉంటాయని ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ విచ్చేస్తారని తెలియజేశారు. అందుకు మాదిగ ఉపకులాల నాయకత్వం, కార్యకర్తలు అన్ని కార్యక్రమాలకు సిద్ధపడి విజయవంతం చేసి మాదిగ డప్పులను సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ,ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ ఎఫ్ ,జిల్లా, రాష్ట్ర, జాతీయ, మండల నాయకులు, బచ్చలకూర వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు,కొలికి పోగు వెంకటేశ్వరరావు, పగడి కత్తుల ఈదయ్య,మాదిగ సాంస్కృతిక కళా రథసారథులు....పమ్మి రవి,మాదిగ, కాంపల్లి బాలు,నూక పొంగు వెంకయ్య,పూర్ణ కంటి రామారావు,ఎన్ సెవెన్ జానీ,హుస్సేన్,కొమ్ము రమేష్, నాగేంద్రబాబు,బొమ్మెర ముత్యం కళాకారులు పాల్గొన్నారు.గాజుల నరసింహారావు తురుగంటి రాము, బాకీ శ్రీనివాస్,మంద గోపాలరావు,ఊటుకూరు రత్నాకర్, నూకల నాగేశ్వరరావు,జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, చింతిరాల నాగభూషణం,తోల్లా వెంకన్న, డేవిడ్ దక్కలి ,అనిల్,బాదాసు వెంకన్న,గద్దల లక్ష్మణ్, ఉపేందర్, బుట్టి నాగేశ్వరరావు,సూర్య పెల్లి నాగేశ్వరరావు,కొండూరి రాజేష్,మేకల అనిల్,భాస్కర రావు, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ చెబుత్ర-డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు..





**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్30 (తరంగాలు):**
నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఆపరేషన్ చెబుత్ర నిర్వహించబడింది. 29-12-2024అర్ధరాత్రి మిర్యాలగూడ పట్టణంలోని నాలుగు ప్రదేశాల్లో అకస్మాత తనిఖీలు జరిగాయి. ఈ తనిఖీలలో కారణం లేకుండా రోడ్లపై తిరుగుతున్న 25 మోటార్ సైకిళ్లు, 3 కార్లు, 2 ఆటోలతో పాటు 40 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీలలో 18 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే, సంబంధిత వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి, ఇకపై అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ ఆపరేషన్‌లో మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, టూ టౌన్ ఎస్ఐ బి. రాంబాబు, రూరల్ ఎస్ఐ లోకేష్, వేములపల్లి ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరి గుట్ట వెంకటేశ్వర్ నగర్ బాపూజీ హై స్కూల్ లో 2004-2005 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒక చోటు చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాల అనంతరం తమ 20 సంవత్సరాల జీవిత ప్రయాణాన్ని గురువులతో పంచుకున్నారు.నాడు గురువు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు.తమకు పాఠాలు చెప్పిన గురువులు అనిత, చంద్రకళ, మేఘమాల, వైదేహి, అరుణ, జయమ్మ, లత, రమా, వసంత, తిరుపతిరెడ్డి, సుధీర్, మేరీ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులను తీసుకున్నారు.

# చోరీకి గురైన ద్విచక్ర వాహనం అప్పగించిన పోలీసులు

**వరంగల్,30డిసెంబర్,తరంగాలు:**
చోరీకి గురైన ద్విచక్ర వాహనాన్ని వెతికి వాహనదారుడికి వరంగల్ ట్రాఫిక్ పోలీసులు అప్పగించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎండీ సాజిద్ పాషా విధుల్లో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ లో విధులు నిర్వహిస్తుండగా టిఎస్ 27ఏ 3296 నంబర్ గల హీరో గ్లామర్ కంపెనీకి చెందిన ద్విచక్ర వాహనం అనుమానస్పదంగా కనిపించడంతో పూర్తి వివరాలు తెలుసుకొని ఫోన్ చేయగా,సదరు వ్యక్తి తాను జోగు



మహేందర్ అని దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో తన ఇంటి ముందు నిలిపిన వాహనాన్ని,గుర్తు తెలియని వ్యక్తి తన బైక్ దొంగిలించాడని చెప్పారు.దీంతి పోలీసులు సదరు వాహనదారుడికి బండి దొరికిందని, వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో బండి ఉందని సాజిత్ చెప్పగా, వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ సదరు బండి యజమానికి బండి అప్పగించారు. బండి దొరకడంలో చురుకైన పాత్ర పోషించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎండి సాజిద్ పాషాను ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అభినందించారు.

# ప్రజావాణి కి 70 ధరఖాస్తులు

-అర్హులకి ఇందిరమ్మ ఇల్లు
-గురుకులాల్లో 5 వ తరగతి ప్రవేశ పరీక్ష పై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకి అవగాహన కల్పించాలి.
-(పెద్దగట్టు) శ్రీ లింగమంతుల స్వామి జాతరకు ఎర్పాట్ల పై సమీక్ష..
-జాతర లో శానిటేషన్, త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి.
-అన్ని శాఖలు సమన్వయం పర్చుకుంటూ జాతర విజయవంతం చేయాలి..
-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లాబ్యూరో, డిసెంబర్30(తరంగాలు)** అర్హులైన వారిని గుర్తించేందుకే ఇందిరమ్మ ఇల్లుల సర్వే చేపట్టడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారులు తప్పకుండా వారానికి రెండు సార్లు సర్వే వివరాలపై సమీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి లో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకి పంపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని సూచించారు. 23 ఫిబ్రవరి 2025 నాడు జరిగే గురుకులాల్లో 5 వ తరగతి ప్రవేశ పరీక్ష పై అలాగే ట్రైబల్, సాంఘీక సంక్షేమ పాఠశాలలో 6,7,8 వ తరగతి లలో బ్యాక్ లాక్ ప్రవేశాలకి ఆన్ లైన్ లో దరఖాస్తు సమర్పించాటానికి చివరి తేది 1 ఫిబ్రవరి 2025 అని గురుకుల ప్రవేశ పరీక్షపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకి ప్రత్యేక అవగాహన కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి కలెక్టర్ సూచించారు.తదుపరి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి వారి జాతర ఏర్పాట్ల పై వివిధ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖ లు సమన్వయం చేసుకుంటూ జాతర ని విజయవంతం చేయాలని సూచించారు.జాతర కొరకు 70 ఎకరాల స్థలం గుర్తించటం జరిగిందని ఆర్ డి ఓ సూర్యాపేట తెలిపారు. జాతర కి సంబందించిన అన్ని ఏర్పాట్లు సూర్యాపేట ఆర్ డి ఓ సూపర్ వైజ్ చేయాలని కలెక్టర్ తెలిపారు.గుట్ట పై భక్తులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యూ లైన్ ఏర్పాటు చేయాలని, ఎండ తగ్గలకుండా చల్లని చలువ పందిరి ఏర్పాటు చేయాలని, గుడి చుట్టూ కలరింగ్ లైట్స్ ఏర్పాటు చేయాలని దేవాదాయ అధికారులకి సూచించారు.శానిటేషన్ సమస్య లేకుండా ఎక్కువ మంది సిబ్బంది ని, వ్యర్థ పదార్థాలను తరలించుటకు ఎక్కువ ట్రాలీలను ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే భక్తులకి త్రాగునీటి సమస్య లేకుండా మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయం చేసుకుంటూ త్రాగు నీటి వసతి ఏర్పాటు చేయాలని సూచించారు.ఆప్రోచ్ రోడ్లు త్వరగా పూర్తి చేయాలని , కోనేరు వద్ద కలర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఎక్కువ మంది భక్తులు వస్తారు కాబట్టి ఎలాంటి వ్యాధులు ప్రభలకుండా డాక్టర్లను, స్టాఫ్ నర్సులను, సిబ్బంది ని,అంబులెన్సు అలాగే అన్ని రకాల మందులు ఏర్పాటు చేసుకోవాలని డి యం హెచ్ ఓ కి సూచించారు.గుట్ట పైన,కింద సి సి కెమెరా లు ఏర్పాటు చేయాలని,జాతర జరిగే ఐదు రోజులు 24X7 పని చేసే విధంగా చూడాలని తెలిపారు.జాతర లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భారీ కేడింగ్ లు,భద్రత ఏర్పాట్లు చేయాలని డి ఎస్ పి రవి కి సూచించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకి ఆర్ టి సి బస్సులు ఏర్పాటు చేసి గుట్ట దగ్గరలో బస్టాండ్ ఏర్పాటు చేయాలన్నారు.గుట్ట చుట్టూ గుర్తించిన 70 ఎకరాలలో భక్తులకి ఎలాంటి ఆటంకం లేకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని అలాగె జనరేటర్స్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. షాప్ లకి, వీధి లైట్లకు వేర్వేరు ఫిడర్స్ ఏర్పాటు చేసి విద్యుత్ నిరంతర సరఫరా చేయాలని అధికారులకి సూచించారు. జాతర లో విధులు నిర్వహించే సిబ్బందికి ఐ డి కార్డులు ఇచ్చి హాజరు నమోదు చేసుకోవాలని అధికారులకి తెలిపారు.జాతర లో ఏర్పాటు చేసే హెూటల్స్, పాస్ట్ ఫుడ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఫుడ్ కమిటీ ల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. తూనికలు కొలతలు లో తేడా లేకుండా, ఎక్కువ ధరలకి విక్రయించకుండా దుకాణలపై నిఘా పెట్టాలని అలాగే పైరింజన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా మీడియా పాయింట్, ఛాయా చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ప్రజావాణి లో మొత్తం 70 దరఖాస్తు లు వచ్చాయని రెవిన్యూ శాఖ కి సంబంధించి 27 ధరఖాస్తులు,జిల్లాలోని వివిధ ఎం పి డి ఓ లకి 10 దరఖాస్తులు, డి ఆర్ డి ఎ కి 8 దరఖాస్తులు, మిగిలిన 25 దరఖాస్తు లు వివిధ శాఖ లకి వచ్చాయని వాటిని పరిష్కరించుటకి సంబంధిత అధికారులకు పంపించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ ఎ పి డి వి వి అప్పారావు, డి ఫ్ ఓ సతీష్ కుమార్ ,సూర్యాపేట ఆర్ డి ఓ వేణు మాధవ్, డి ఎస్ పి రవి,డి యం హెచ్ ఓ కోటాచలం, డి ఈ ఓ అశోక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు పద్మారావు, సాయిగౌడ్, శ్రీలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి పలు అభివృద్ధి పనులను పరిశీలించిన

-పీసీసీ సభ్యులు పెండెం. రామానంద్



**నర్సంపేట ఆర్సి, డిసెంబర్ 30, తరంగాలు:** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులకు సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర పిసిసి సభ్యులు పెండెం రామానంద్ చెక్కులు తీసుకున్నవారు నర్సంపేట పట్టణానికి చెందిన 13వ వార్డుకు చెందిన కాసుల లక్ష్మణ చారి కి 60,000/ రూపాయల చెక్కు. అదేవిదంగా 19వ వార్డుకు చెందిన కొలువుల రాంబాబు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందగా చికిత్సకు నిమిత్తం జరిగిన ఖర్చుకు 36,000/ రూపాయల చెక్కును వారి తల్లి కొలువుల ఉదియ భార్య కొలువుల సుమలత కు అందించారు. ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు ఆపదలో ఉన్న వారికి అపన్న హస్తంగా నిరుపేదలకు అండగా నిలుస్తున్నాయన్నారు పట్టణ అభివృద్ధిలో భాగంగా పలు వార్డుల్లో జరుగుతున్న పనులను పరిశీలించి పనులలో వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్ పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్ కొల్లూరి రాజు వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్ పైండ్ల పవన్ వజినపల్లి లక్ష్మయ్య శ్రీరామోజు రమేష్ కాసుల రాజు రంగోజు వెంకటేశ్వర్లు తుముగంటి వీరచారి కొలువుల స్వామి అందె రంజిత్ కాట రాహుల్ కొలువుల రాజు మంద హరీష్ దిడ్డి రంజిత్ దిడ్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంధుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య



**హన్మకొండ,30డిసెంబర్,తరంగాలు:** హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల విద్యార్థులు రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు.అంధుల కోసం ప్రత్యేకంగా బ్రెయిలి లిపిలో క్యాలెండర్ రూపొందించిన అంధ విద్యార్థులను ఎంపీ అభినందించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంధ విద్యార్థులు సాధారణ విద్యార్థులకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని రంగాల్లో వారి ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను పోత్సహించారు. అనంతరం లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదినోత్సవం సందర్భంగా జనవరి 4వతేదీన లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల స్థాపకుడు దివంగత శ్రీ నలివేల కుమారస్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని పాఠశాల నిర్వహకులు, విద్యార్థులు ఎంపీ డాక్టర్ కడియం కావ్యను ప్రత్యేకంగా ఆహ్వానించారు.అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నలివెల కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

-ఎస్ఐ రామ్ చరణ్ నాయక్




**జఫర్గడ్ ప్రతినిధి ,30డిసెంబర్,తరంగాలు :** జఫర్గడ్ మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని జఫర్గడ్ ఎస్ఐ రామ్ చరణ్ నాయక్ కోరారు. ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ రాంచరణ్ మాట్లాడుతూ కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ర్యాష్ బైక్ డ్రైవింగ్,త్రిబుల్ రైడింగ్ చేయడం,ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం,రాకపోకలకు అంతరాయం కలిగించడం,డీజే స్పీకర్లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం,రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం,మాదక ద్రవ్యాలు (డ్రగ్స్),గంజాయి సేవించడం వంటి అసాంఘిక పనులకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచి పర్యవేక్షిస్తామని ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై వెల్లడించారు.జఫర్గడ్ మండల ప్రజలకు ఎస్ఐ రామ్ చరణ్ నాయక్ ముందస్తుగా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి.

-ఎస్సై కూచిపూడి జగదీష్.



**పాలేరు ఆర్సీ.30డిసెంబర్. (తరంగాలు)** తిరుమలాయపాలెం మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని తిరుమలయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ కోరారు. ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ర్యాష్ బైక్ డ్రైవింగ్,త్రిబుల్ రైడింగ్ చేయడం,ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం,రాకపోకలకు అంతరాయం కలిగించడం,డీజే స్పీకర్లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం,రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం,మాదక ద్రవ్యాలు (డ్రగ్స్),గంజాయి సేవించడం వంటి అసాంఘిక పనులకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఇలాంటి వాటిని అరికట్టడానికి తమ సిబ్బందిని అన్ని ప్రదేశాల్లో నిఘా ఉంచి పర్యవేక్షిస్తామని ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై వెల్లడించారు. తిరుమలాయపాలెం మండల ప్రజలకు ఎస్సై జగదీష్ ముందస్తుగా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు..

# శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

-ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ రాజేష్ రెడ్డి




**చెన్నారావుపేట, 30డిసెంబర్,తరంగాలు:** శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా డిసెంబర్31, జనవరి 01 రాత్రివేళల్లో మద్యం సేవించి వాహనాలు నడిపినా, మైనరులు డ్రైవింగ్ చేసినా,రాత్రి పూట ఓవర్ స్పీడ్,ర్యాష్ డ్రైవింగ్ చేసినా,అర్హత పత్రాలు లేకుండా బండి నడిపినా,ట్రిపుల్ రైడింగ్ చేసిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ముందస్తుగా ఎలాంటి అనుమతులు లేకుండా డీజేలు పెట్టడం గాని,రోడ్లపైన కేకులు కట్ చేసి బాంబులు కాల్చడం గాని,రోడ్డుపైన మద్యం సేవించడం గాని చేస్తే చట్టపరంగా వారి పైన కేసులు నమోదు చేసి చర్య తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు వారి కుటుంబ సభ్యులతో క్షేమంగా కొత్త సంవత్సరాన్ని జరుపుకోవాలని కోరుకుంటూ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప కమిటీకి వంటపాత్రలు అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,30డిసెంబర్,తరంగాలు:** అయ్యప్ప కమిటీకి వంటపాత్రలు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.సోమవారం రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అయ్యప్ప కమిటీ కోరిక మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అయ్యప్ప స్వాములకు చెందిన నిత్య అన్నదాన కార్యక్రమానికి వంట పాత్రలు సరిగ్గా లేవనడంతో తక్షణమే స్పందించి వారికి 25వేల రూపాయల విలువ గల వంటపాత్రలను తన కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఐలోని మల్లన్న బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

**-పరిశీలించిన డీసీపీ రవిందర్,ఈఓ నాగేశ్వర్ రావు**







**ఐనవోలు,30డిసెంబర్,తరంగాలు:** అంగరంగ వైభవంగా జరిగే శ్రీ ఐలోని మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లలో ఆలయ అధికారులు తలమునకలయ్యారు.కొద్ది రోజుల్లో జరగబోయే బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ఈస్ట్ జోన్ డీసీపీ రవిందర్ ఆధ్వర్యంలో జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు, పోలీస్ బందోబస్త్,జాతర ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావుతో కలిసి డీసీపీ రవిందర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఐనవోలు పస్తం శ్రీనివాస్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వర్ధన్నపేట,30డిసెంబర్,తరంగాలు:** మోసపూరితమైన ఆన్ లైన్ యాప్ లలో అధిక వడ్డీ ఆశా చూపి, పెట్టుబడికి రెట్టిపు సొమ్ము వస్తాయని అనేక మంది అమాయకులని మోసం చేస్తున్న కేసులు ఈ మధ్య కాలంలో చాలా నమోదవుతున్నాయని అలాంటి మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.సోమవారం పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో వర్ధన్నపేట పోలీసులు ప్రజలకు, ప్రయాణికులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీని ఆసరా చేసుకుని అమాయక ప్రజలను అధిక వడ్డీ ఆశ చూపి పెట్టిన పెట్టుబడి కంటే అధిక డబ్బులు వస్తాయని మోసం చేస్తున్నారని తెలిపారు.మండలంలోని ప్రజలు ఇలాంటి అన్ లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని,సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు,మెసేజ్ లు క్లిక్ చేయకూడదని,నకిలీ వెబ్ సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారు,అంతే కాకుండా వైద్య సహాయం,పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకొని మోసాలు చేస్తున్నారని,లోన్ యాప్ అంటూ సులభంగా లోన్ లు ఇస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ మీ యొక్క డేటా మొత్తం తమ అధీనంలోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు,కాబట్టి ఎవరు అలాంటి యాప్ లను డౌన్లోడ్ చేయకూడదని,ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటెనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేనియెడల హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ,155260 కి కాల్ చేసి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రయాణికులు,స్థానికులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం 1986-87 ఎస్ ఎస్ సి





**-37 సంవత్సరాల తర్వాత చదివిన పాఠశాలలో కోలాహలంగా జరిగిన కార్యక్రమం**

**-ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోకినే పల్లి ముదిగొండ మండలం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నేలకొండపల్లి మండల పరిధిలోని గోకినే పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1986/ 87 ఎస్ఎస్సి చదివిన పూర్వ విద్యార్థులు గెట్ టుగెదర్ ప్రోగ్రామ్ కోలాహలంగా జరుపుకున్నారు. తాము చదివిన పాఠశాలలో బాల్య విద్యార్థులుగా ఉండి 37 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకొని తమ చేదు /తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన గురువులను సన్మానించారు.తమకు చదువునేర్పినగురువులలో అందుబాటులో ఉన్న గురువులు పి.నాగేశ్వరరావు, రాధాదేవి టీచర్, ఇందిరమ్మ టీచర్,చారి లకు పాదాభివందనం చేసి శాలువా,మెమొంటోలతో సన్మానించారు.రాజకీయంగా ఎదిగిన వారిలో పాలడుగు పాపారావు ఖమ్మం కార్పొరేటర్ గా పని చేశారు.బొల్లం ఇందిరా మల్లయ్య యాదవ్ కోదాడ ఎమ్మెల్యేగా పనిచేశారు.ఈ సందర్భంగా అప్పటి యుపిఎస్ ప్రధాన ఉపాధ్యాయులు పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ... మేము చదువు చెప్పాము.బతకటం సమాజం నేర్పింది. అనుభవం ద్వారా చాలా విషయాలు తెలుస్తాయన్నారు. ఆరోగ్యంగా ఉండండి కుటుంబాన్ని రక్షించుకోండి. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దండని ఉపాధ్యాయులు సభాముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమ రూపశిల్పి రావెళ్ల రవికుమార్, జయలక్ష్మి కి తోటి మిత్రబృందం కృతజ్ఞతలు తెలియజేశారు. 1986-87 ఎస్ఎస్సి బ్యాచ్ లో 65 మందిలో 11 మంది విద్యార్థులు చనిపోయారు. వారికి సభాముఖంగా మౌనంపాటించారు. ఈ కార్యక్రమం గుర్తుగా మెమొంటో నుజ్ఞాపకగా అందజేశారు.ఈ కార్యక్రమం దిగ్విజయంగా నడవడానికి కృషి చేసిన వారిలో రావెళ్లరవికుమార్,జయలక్ష్మి,రవికుమార్. ఐ.వెంకటేశ్వర్లు. జె.వెంకటఅప్పారావు. జి.నాగేశ్వర రావుపి.పద్మ, బి.ఇందిరా, కే.కోటేశ్వరరావు బాబురావు, ఎం.నాగేశ్వరరావు డి ఉపేందర్ ఉన్నారు. స్నేహమేరా జీవితం స్నేహమేరా స్నేహమేరా శాశ్వతం అని ఆటపాటలతో సభను ముగించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి పరుపాటి ఆర్థిక సహాయం

**తొర్రూరు,30డిసెంబర్,తరంగాలు:** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన వ్యక్తికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.రాష్ట్ర మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం శ్రీనివాస్ రెడ్డి బాధితుడి నివాసానికి చేరుకొని పరామర్శించారు.అనంతరం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్,



బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు లేతాకుల మధుకర్ రెడ్డి,లేతాకుల సుధాకర్ రెడ్డి,పరుపాటి రవీందర్ రెడ్డి,సంధి దేవేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జాతిని ఏకం చేయడమే మాస్ లక్ష్యం

**-సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఐక్యతే ప్రధానం**

**-మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్**

**సిరిసిల్ల,30డిసెంబర్,తరంగాలు:** సామాజిక,ఆర్థిక రాజకీయ,విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందాలి అంటే జాతి మొత్తం ఐక్యం కావడమే ప్రధాన లక్ష్యం అని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అన్నారు. సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో సోమవారం వివిధ పార్టీలు,సంఘాలకు చెందిన మాదిగ జాతి నాయకులు,యువకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్, రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్,రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి ఎల్లయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60,70 లక్షల మంది జనాభా కలిగిన అతిపెద్ద కులంగా ఉన్నప్పటికీ ఐక్యం లేని కారణంగా జాతి అభివృద్ధి చెందడం



లేదన్నారు.ఐక్యంగా ఏ ఏ కులాలు అయితే కలిసికట్టుగా ఉంటున్నారు,పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా వారికే పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.జనాభా తక్కువ కలిగిన కులాలు రాజకీయ రంగంలో ఆర్థిక రంగంలో బాగా అభివృద్ధి చెందుతూ ఎక్కువ జనాభా కలిగిన కులాలపై ఆధిపత్యం చెలాయిస్తున్నారని విమర్శించారు. మాదిగ జాతిలో పుట్టిన ప్రతి ఒక్కరూ ఎంత పెద్ద స్థాయిలో ఉన్న రాజకీయ నాయకుడు, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు అయినా జాతి ఐక్యత కోసం,అభివృద్ధి కోసం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.ఈ రాష్ట్రంలో ఉన్న మాదిగ జాతి బిడ్డలందరినీ ఒకే వేదిక మీదకు తీసుకువచ్చేంత వరకు నిరంతరం కంకణ బద్ధులై మాదిగల ఐక్య సంక్షేమ సంఘం పాటుపడుతుందని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ జాతి ఐక్యతకు అభివృద్ధికి కలిసి రావాలని కోరారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్లెందుల అనిల్,అజయ్,శేఖర్, సాగర్, ప్రసాద్, జగన్,రాజు, అనిల్, మహేందర్, ఈశ్వర్, శ్రీనివాస్, లక్ష్మీరాజం,చరణ్,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# విద్యార్థులు క్రీడా రంగంలో రాణించాలి



**-పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**





**వర్దన్నపేట, 30డిసెంబర్,తరంగాలు:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా కోరారు.సోమవారం వర్దన్నపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆవరణలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 16 బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్, సెలెక్షన్స్ ను పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,పిఈటిల అసోసియేషన్ అధ్యక్షులు హసనోద్దిన్,జోనల్ స్థాయి కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ షాబీర్ అలీ, కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం, పట్టణ నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్,ఎండీ అన్వర్,చీటూరి రాజు,వీకె శ్రీనివాస్,దుబ్బాక శివ, నాయిని రాజురెడ్డి,ఎండీ అంజాద్, పిఈటిలు కుమారస్వామి, వంఖర్జీ,శ్రీనివానంలు,నరేష్,నందీప్ కుమార్,లక్ష్మి,నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్ర్రాలను తనిఖీ చేసిన తిరుమలాయపాలెం ఎమ్మార్వో పి. వీ.రామకృష్ణ ..

**-ఇటువంటి మీ సేవ కేంద్రాలను లాగిన్ బ్లాక్ చేస్తారా?**

**-ఉద్యోగాలు ఉన్నవారికి మీ సేవలు. వారింట్లో మీ ఉద్యోగాలు ఉన్న వారికే మీసేవ కేంద్రాలు.**

**-చర్యలు ఎక్కడ వేచి చూద్దాం ..**



**పాలేరు ఆర్సీ.30డిసెంబర్ (తరంగాలు)** తిరుమలయపాలెం మండలం లోని మీ సేవ కేంద్రాలను గత ప్రభుత్వంలో ప్రజల సౌలభ్యం కోసం , ఇంటర్నెట్ షాపులు చుట్టూ తిరగకుండా ఉండాలని ప్రజల శ్రేయస్సుకోసం అదే గ్రామానికి చెందిన యువకులు డిగ్రీలు చదివి, ఉద్యోగాలు రాక ఉన్నవారిని ఆలోచించి గత ప్రభుత్వం అన్ని గ్రామాలకు సెంటర్ గా ఉన్న గ్రామ పంచాయతీలకు మీ సేవ కేంద్రాలను మంజూరు చేయడం జరిగింది, కొంత మంది ఆ మీ సేవ కేంద్రాలను అధికార అండదండలతో తీసుకొని వాటిని నిరుపయోగం చేస్తున్నారు, మీ సేవ లాగిన్లను ఉపయోగించి వారు ఎక్కడ సెంటర్ పెట్టారో అక్కడ వాడకుండా ఆలాగే ని తీసుకొని వేరే దగ్గర నడిపిస్తున్నారు , వాటిపై ఏ ప్రభుత్వం ఇంతవరకు చర్యలు చేపట్టలేదు, అధికారులు కూడా చూసి చూడనట్లు వెళ్తున్నారు, ఒక ఉదాహరణ దమ్మాయిగూడెం గ్రామంలో గత 10 సంవత్సరాల క్రితం మీసేవ కేంద్రం ఇచ్చారు, ఆ మీ సేవ కేంద్రం మూడు నాలుగు నెలలు మాత్రమే నడిపారు, అక్కడి నడిపించడం ఆపేశారు మీ సేవను, ఆ లాగిన్ ద్వారా ప్రజలు అక్కడున్న యువకులు కలెక్టర్ ఆఫీసుల చుట్టూ తిరిగి మాకు మీ సేవ కావాలని అడిగితే మీ దగ్గర మీ సేవ కేంద్రం ఉందని చెప్తున్నారు, లాగిన్ లో చూస్తే మీ సేవ ఉంది కానీ ఆ మీ సేవ మాత్రం ఎన్నడూ తియ్యరు, కలెక్టర్ ఆఫీస్ లో కూడా కంప్లీట్ చేయడం జరిగింది, ఆ మీసేవ కేంద్రం దమ్మాయిగూడెం గ్రామంలో మాత్రం నడవడం లేదు, ఆరాధిస్తే ఆ మీ సేవ కేంద్రం తిరుమలయపాలెం మండలంలో నడిపిస్తున్నామని చెబుతున్నారు, ఆ లాగిన్ కి , ఆ లాగిన్ ద్వారా,అతనికి ఎటువంటి సంబంధం లేదు, అతనిది వేరే మండలం, గత ప్రభుత్వం చెప్పింది ఏంటంటే ఆ గ్రామానికి సంబంధించిన వారై ఉండాలని చెప్పారు, అర్హులు ఏ గ్రామం వారైతే ఆ గ్రామం వారికే ఇవ్వాలని మీ సేవలో నియమించారు, కానీ ఆ విధంగా జరగడం లేదు, ఇటువంటి వారిపై ఎమ్మార్వో కలెక్టర్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి తిరుమలాయపాలెం మండలంలో మీ సేవ కేంద్రాలను తనిఖీ చేసిన ఎమ్మార్వో రామకృష్ణ,.

# అజంజాహి మిల్లు కార్మికులకు నివాస స్థలాలను కేటాయించాలి

**-తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక విజ్ఞప్తి**



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 30 తరంగాలు** వరంగల్ లోని తెలంగాణ రైతు భవన్ కార్యలయంలో సోమ రామూర్తి అద్యక్షతన జరిగిన సమావేశంలో గోధుమల కుమారస్వామి-రాష్ట్ర చైర్మన్, గడ్డం సదానందం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,శాంతిసంఘం జిల్లా నాయకులు డాక్టర్ అనిక్ సిద్దిక్, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు సోమిడి శ్రీనివాస్ మహిళా ప్రాతినిదులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి 80 మంది ప్రతి నిదులు పాల్గొన్నారు.వరంగల్ తూర్పు,వరంగల్ పడమర,వర్ధన్నపేట,పరకాల నియోజక వర్గాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... తెగబడి కొట్లాడి తెలంగాణను సాదించుకున్నాక కెసిఆర్ ముఖ్యమంత్రి ఆద్వర్యంలో కళాకారుల పేరుతో కేవలం 3,4 వందల మందికె కొలువులు ఇచ్చారే తప్పా మెజారిటీ పోరాట యోదులను మరిచి తీవ్ర నిర్లక్ష్యం చేశారని,ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యమంలో పాల్గొనని వారిని అధికారంలోకి తీసుకొని అందలాలు ఎక్కించినారని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాట సమరయోదులను గుర్తించి గౌరవించి సమరయోధుల పెన్షన్ ను ఇచ్చారు.అంతేగాక గతంలో ఇదే గడ్డమీద జరిగిన తెలంగాణ ప్రజల సాయుధ పోరాట యోధులను గుర్తించటం కూడా జరి గింది.కానీ 1969లో మొదలై మొన్నటి వరకూ సాగిన ప్రత్యేక తెలంగాణరాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన పోరాట యోదులను నేటికి గుర్తించక పోవడం విచారకరం అన్నారు.టి ఆర్ ఎస్ ప్రభుత్వం అనుసరించిన విదానాలను ఈసడించుకున్న ప్రజలు టిఆర్ఎస్ (కెసిఆర్)ను గద్దేదించి ఎన్నికల సమయంలో కాంగ్రేసు రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానాలను విశ్వసించి గెలిపించు కున్నారని తెలిపారు. ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించేందుకు ఒక కమిటీని నియ మించి తద్వారా ఉద్య మకారులను గుర్తించాలి, గౌరవ ప్రధంగా గుర్తిం పు కార్డుల మంజూరు చేయాలి. స్వంత ఇండ్లు లేని ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి పక్కా గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించడంలోనే తెలంగాణ అభివృద్ధి ఇమిడి ఉందన్నారు. తెలంగాణకు తల మాణికంలాగా ఉండిన వరంల్ లోని ఆజాంజా హి మిల్లు తొలిగించ బడటం పెద్ద నష్టం అన్నారు.నష్టపోయిన కార్మికుల కు మిల్లు భూముల్లోనే కొంత బగాన్ని ఇంటి స్దలాలకు కేటాయించా లని కోర్టు ఉత్తర్వులు న్నాయని టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి కేసిఆర్ దానిని అమలు చేయలేదని చేయాలని ఎన్నికలకు ముందు చెప్పిన రేవంత్ రెడ్డి నేడు ముఖ్య మంత్రి గా ఉన్నారు కాబట్టి వెంటనే వారు ఆజాంజాహీ కార్మికుల కు న్యాయం చేయాల ని, అలాగే మిల్లు భూముల ను జ్యుడిసియల్ ఎంక్వరీ జరిపించి భూకబ్జా దారుల నుండి రక్షించి ప్రభుత్వ ప్రయోజనాలకు ఉప యోగించాలని, నిజంగా నష్టపోయిన ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులతో పాటు తెలంగాణ ఉద్యమం లొ నష్ట పోయిన కళాకారులకు ఉద్యోగ అవకాశలను కల్పించాలని ఉద్యమ కారుల కోసం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని వేధికమీది నుండి డిమాండ్ చేసారు.

## యామ్స్ పెన్ దినపత్రిక.. నూతన క్యాలెండర్ (2025) ఆవిష్కరణ..

**-39 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం.. నిష్పక్షపాతి,నిబద్ధతకు నిలువెత్తు సాక్షం..**

**-ఒకేసారి తెలుగు ఇంగ్లీషులో క్యాలెండర్ ఆవిష్కరణ అభినందనీయం..**

**-యాంసాని శ్రీనివాస్ ను.. అభినందించిన.. అతిథులు.**



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 30 తరంగాలు** పత్రికా రంగంలో 39 సంవత్స రాల సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ జర్నలిస్ట్ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ యాంసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన దినపత్రిక యామ్స్ పెన్ తెలుగు,ఇంగ్లీష్ భాషలలో రూపుదిద్దుకున్న సందర్భంగా దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను వరంగల్ లోని వరంగల్ తూర్పు పరపతి జర్నలిస్ట్ సంఘ భవనంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో సుదీర్ఘ అనుభవం కలిగిన అంశాన్ని యాంసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపు దిద్దుకుంటున్న యమ్స్ పెన్ దినపత్రిక ఏకకాలంలో తెలుగు ఇంగ్లీష్ భాషలలో రావడం సంతోష్ దాయకమన్నారు అనతి కాలంలోనే ప్రజాదారణ పొంది అంచలంచెలుగా ఎదగాలని వారు ఆకాంక్షిం చారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజే శారు.ఈ కార్యక్ర మంలో తూర్పు జర్నలిస్ట్ పర్పతి సంఘం హెచ్ 143 అధ్యక్షుడు కొరుకొప్పుల నరేందర్,ప్రధాన కార్యదర్శి బండి రవికుమార్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవనీత్ గౌడ్,కార్యదర్శి నీలారపు శివ,సీనియర్ జర్నలిస్ట్ వడిచర్ల శ్రీనివాస్,ఫోనుగంటి కృష్ణ పటేల్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు కమటం వేణుగోపాల్,ప్రముఖ న్యాయవాది,మహానగరంలో దినపత్రిక ఎడిటర్ ఎర్రం శివశంకర్, ఆసేండ్ ఐటిఐ రాజకుమార్ సీనియర్ జర్నలిస్టులు ఎస్ శోభన్ కుమార్,టుడే ఫ్రీడమ్ వరంగల్,హన్మకొండ స్టాఫ్ రిపోర్టర్లు సతీష్ కుమార్,కందికట్ల వెంకట్,యామ్స్ పెన్ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్,హన్మకొండ రిపోర్టర్లు సమ్మాలాల్ సిద్ధూ,చింత పట్ల సాయికుమార్ సయ్యద్ నిజాముద్దీన్ సియా సత్ టివి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా రాపోలు వెంకటేశ్వర్లు..



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 30(తరంగాలు):** తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ నూతన ప్రమాణ స్వీకారం మహోత్సవం నిన్న కర్నాటి గార్డెన్, ధనుంజయ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాపోలు వెంకటేశ్వర్లు మిర్యాలగూడ వాస్తవ్యులు ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా చేనేత రంగ అభివృద్ధిపై చర్చ జరిగింది. చేనేత కార్మికులను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని, కార్మికుల స్థితిగతులపై ప్రభుత్వం పై ఒత్తిడి తేవడమే తన ప్రాథమిక బాధ్యతగా భావిస్తున్నట్లు రాపోలు వెంకటేశ్వర్లు తెలిపారు. పద్మశాలీ సమాజంలో చైతన్యం తీసుకురావడంతో పాటు చేనేత పరిరక్షణ, అభివృద్ధి కోసం సమర్థవంతంగా కృషి చేస్తానని ఆయన అన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడు సదా ముకుంద మాట్లాడుతూ, పద్మశాలీల ఏకీకరణ ద్వారా చేనేత రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. సమాజ సేవలో అందరూ భాగస్వామ్యం వహించాల్సిన అవసరం ఉన్నదని, కొత్త కమిటీ మరింత శ్రమించి లక్ష్యాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, చేనేత కార్మికులు, పద్మశాలీ సంఘ సభ్యులు పాల్గొన్నారు. చేనేత రంగ అభివృద్ధి కోసం తాజా కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని అందరూ ఆకాంక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు







**వర్ధన్నపేట,30డిసెంబర్, తరంగాలు:** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సోమవారం ప్రముఖులు అల్లంనేని మోహన్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. వర్ధన్నపేట ఉన్నత పాఠశాలలో ఆవరణంలో సాయంకాలం వేళలో కొందరు ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో సామాజిక మాధ్యమాలలో ప్రచారం కాగా వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ అల్లంనేని పూర్ణచందర్ రావు స్పందించి పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు విద్యార్థులకు ఆట వస్తువులు,ఎన్సిసి క్యాండిడేట్లకు కావాల్సిన పరికరాలు అందించేందుకు ఒక లక్ష రూపాయలు విరాళంగా అందించారు.దీంతో పాఠశాల ఆవరణంలో 8 సీసీ కెమెరాలు,ఎన్సిసి కేడిడేట్లకు కావలసిన పరికరాలు,ఆట వస్తువులను కొనుగోలు చేసి సీసీ కెమెరాల బిగింపు పూర్తి చేసి సోమవారం పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ దుబాసి బాయమ్మ,ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్, సీనియర్ ఉపాధ్యాయులు రమణారావు లతో కలిసి మోహన్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని మోహన్ రావు కోరారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు తమ సహకారం అందించి మరింత ముందుకు సాగేలా కృషి చేయాలని కోరారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రీడలు,ఎన్సిసి ట్రైనింగ్ ఇతర వృత్తి విద్య కోర్సులను సైతం అందించడంతోపాటు పరిశుభ్రమైన పరిసరాలను అందించేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు బొజ్జ సురేందర్,యాంసాని శ్రీధర్,పాఠశాల ఉపాధ్యాయులు ఎన్సిసి కమాండర్ మనుజేందర్ రెడ్డి,బరిగల దేవయ్య,మదన్మోహన్, కుమారస్వామి, అశోక్,పీఈటి కుమారస్వామి, కళ్యాణి,సునీత, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బస్టాండ్ నిర్మాణంలో ప్రభుత్వ అలసత్వం






**-బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో డాక్టర్ వన్నాల వెంకట రమణ**

**వరంగల్,30డిసెంబర్,తరంగాలు:** వరంగల్ బస్టాండ్ నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు.చీ సోమవారం బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ ఆధ్వర్యంలో వరంగల్ బస్టాండ్ నిర్మాణం కొరకు నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 లో వరంగల్ మహా నగరం స్మార్ట్ సిటీ పథకం కింద ఎంపికైనా ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నుండి సుమారుగా 1200 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని,కానీ ఇప్పటి వరకు నగరం అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు.వరంగల్




ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి బస్టాండ్ అభివృద్ధిని కోరుకుంటున్నా గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని మరిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వరంగల్ బస్టాండ్ నిర్మాణంను మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.దీని వలన విద్యార్థులు,ప్రజలు,నిరుపేద కుటుంబాలు చాలా ఇబ్బందలకు గురి అవుతున్నారని విచారం వ్యక్తం చేశారు.బస్టాండ్ కు ఎదురుగా ఉన్న రైల్వే స్టేషన్ కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన పరిస్థితిని ప్రతి ఒక్కరు గమనించాలని,కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కనిపిస్తుందని,ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 10 మంది ఎమ్మెల్యేలు గెలిచినా,2 ఎంపీలు ఉన్న బస్టాండ్ ఉన్న నియోజక వర్గనికి మంత్రిగా ఉన్న కొండా సురేఖ ఇప్పటికైనా బస్టాండ్ పనులు మంజూరు చేపించి పనులు వేగవంతం చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాజీ మేయర్ తక్కలపల్లి రాజేశ్వరరావు,మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు,కుసుమ సతీష్,రత్నం సతీష్ షా, గురుమూర్తి శివకుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు,జిల్లా పదాధికారులు, మండల డివిజన్ అధ్యక్షులు,బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**-యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్**



**హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 30 తరంగాలు** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది.యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి,హనుమకొండలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా 30 డిసెంబర్ 2024 సోమవారం రోజున తలసేమియా బాధితులను కాపాడేందుకు మెగా రక్తదాన శిభిరంను ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరానికి అతిదులుగా రెడ్ క్రాస్ చైర్మన్ మరియు పాలకవర్గం విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగినది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం అనే జీవన విధానంతో అన్నదాతలు (రైతులు) అహర్నిశలు కష్టపడి దేశానికి అన్నం పెడతాడు రైతన్న ఆరుగాలం శ్రమించి ఎన్నో కష్టాలకు ఓర్చి పంట పండిస్తాడు.దేశాన్ని రక్షించే సైనికులకు ఎంత ప్రాముఖ్యత ఉందో అన్నం పెట్టే రైతన్నలకు అంతకంటే ఎక్కువ ప్రాముఖ్యతే ఉందని తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు(స్విమ్మర్ రాజు),గుల్లెపెల్లి శివ కుమార్ (రెడ్ క్రాస్) ఆర్గనైజర్లను,రక్తదాతలను రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ పక్షమున అబినందించినారు.ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ చందర్ రెడ్డి,కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి,రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు,జిల్లా పాలకవర్గ సభ్యులు:పుల్లూరి వేణు గోపాల్,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),గుల్లెపెల్లి శివ కుమార్ (రెడ్ క్రాస్),పోలీస్ కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,ఉప్పరపెల్లి రాజ్ కుమార్,ఊరటి రవి కుమార్, అలువాల పృథ్వి,మేడం రాజశేఖర్, గజ్జెల సుమన్,మునిగాల రాము, ఎస్.కె ముస్తఫా,పోలీస్ కానిస్టేబుల్స్ పోతుల రవి కుమార్, చంద్రశేఖర్,కాశీవిశ్వేశ్వర అయ్యప్ప భక్త బృందం కొమ్మిని రాజేందర్ గురుస్వామి పొడాలా సంపత్, బత్తిని రంజిత్,సంతోష్ భార్గవ్, కొమ్మిని సాత్విక్,ఆకాష్,వీరేందర్, నవీన్, చెన్నోరి రాజు,ముస్కు రామకృష్ణ రెడ్డి,రాంరెడ్డి,లక్ష్మణ్ రెడ్డి, ఆంజనేయులు, రాకేష్,రాజు, శ్రీకాంత్,మహిళా రక్తదాతలు ఈ.వి. సాత్విక,శ్రావణి,నాగ జ్యోతి, చైతన్య,రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్: టి. మదన్మోహన్ రావు,రెడ్ క్రాస్ సిబ్బంది కరుణశ్రీ,రజాకార్,స్వప్న, రక్తదాతలు పాల్గొన్నారు.ఈ రక్తదాన శిబిరం లో 60 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ తరపున రక్తదానం చేసిన దాతలకు, రక్తదానం చేయడానికి ప్రోత్సహించిన వారికి ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

## నెరవేరునున్న నారాయణ పురం రైతుల ఆకాంక్ష

**-అడవి అనే పదాన్ని తొలగింపు**

**-ఎమ్మెల్యే మురళీ నాయక్ ప్రత్యేక చొరవతో ముందడుగు**

**-భూభారతితో నారాయణ పురం రైతుల సమస్యకి పరిష్కారం**



**కేసముద్రం, డిసెంబర్ 30, (తరంగాలు)** నారాయణ పురం రైతుల కోరిక నెరవేర నుండి. త్వరలో పట్టాదారులుగా రైతులు మారనున్నారు.గత ప్రభుత్వం లో గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వలేదు. కొన్ని ఏండ్లు గా పట్టాదారు గా ఉన్న రైతుల పేర్లు బీఆర్ ఎస్ ప్రభుత్వం ధరణి నీ తీసుకువచ్చి,రైతుల పేర్లు ఉండాల్సిన స్థానం లో ఫారెస్ట్ భూమి (అడవి) గా నమోదు చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొన్న సమస్య నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతితో సమస్య తొలగిపోయి, భూమిపై హక్కులు తిరిగి పొందెందుకు సమయం ఆసన్నమైంది. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ నారాయణ పురం రైతుల సమస్య పై ప్రత్యేక చొరవ చూపారు. అసెంబ్లీ దృష్టి కి తీసుకెళ్లారు.దీంతో అధికారులు నారాయణ పురం రైతుల పట్ట పుస్తకాల్లో ఉన్న అడవి అనే పదాన్ని తొలిగించారు.మళ్ళీ సర్వే చేసి అర్హులయిన రైతులకు పట్టాలు అందనున్నాయి.రేవంత్ సర్కార్ నిర్ణయం పట్ల గిరిజనులు,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నారాయణపురం రైతుల తరుపున ప్రత్యేకంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.